TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేదికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది. అలాగే ప్రభుత్వ విభాగంలో నెలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనలకు, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులకు మరియు వాటికి సంబంధించిన సమాచారము, సాక్ష్యాలతో మాకు తెలియపరచగలరు

- ఎడిటర్ డెస్క్ - 9490617666

మల్కాజిగిరి | సంపుటి : 01 | సంచిక : 59 | సోమవారం, మార్చి 23, 2026, | పేజీలు - 08 | వెల : 4/-

## శుభవార్త రేషన్ కార్డులు ఉన్నవారందరికీ

# 5లక్షల జీవిత బీమా..

### తెలంగాణ ప్రభుత్వం మరో నూతన పథకానికి శ్రీకారం చుట్టింది

**హైదరాబాద్ :**తెలంగాణ ప్రభుత్వం మరో నూతన పథకానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం వినూత్నమైన పథకాలను తీసుకువచ్చి అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వం తాజాగా 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పేరుతో రేషన్ కార్డులు ఉన్న ప్రతీ కుటుంబానికీ జీవిత బీమాను అందించనుంది. ఇటీవల రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ పథకంపై బడ్జెట్ ప్రసంగంలో ప్రకటన చేశారు.ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం

తెలంగాణ డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇటీవల అసెంబ్లీలో 2026–27 వార్షిక బడ్జెట్‌ను పెట్టారు. రూ. 3,24,234 కోట్ల అంచనాలతో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో, రాబోయే ఆర్థిక సంవత్సరంలో అమలు చేయనున్న పలు కొత్త పథకాలను ఆయన ప్రకటించారు. వాటిలో 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' ఒకటి.ఆవిర్భావ దినోత్సవం జూన్ 2వ తేదీన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా



పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు.

రేషన్ కార్డులో ఉన్న కుటుంబ సభ్యులకు 5లక్షల జీవిత బీమాఈ పథకం కింద రాష్ట్రంలోని ప్రతి రేషన్ కార్డుదారులకు, రేషన్ కార్డులో ఉన్న కుటుంబ సభ్యులకు 5లక్షల జీవిత బీమా వర్తిస్తుందని వెల్లడించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు ఒక కోటి 15 లక్షల కుటుంబాలు లబ్ధిని పొందుతాయని తెలిపారు. సామాజిక, ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా రాష్ట్ర పౌరులందరికీ పథకం వర్తిస్తుందని ప్రభుత్వం వెల్లడించింది.

బడ్జెట్లో ఏకంగా నాలుగువేల కోట్ల రూపాయల కేటాయింపు

రేషన్ కార్డులో ఉన్న కుటుంబ సభ్యులు ఎవరైనా మరణిస్తే వారు ఆర్థికంగా ఇబ్బంది పడకుండా అండగా నిలిచే ఉద్దేశంతో ఈ పథకం అందిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ పథకాన్ని అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. దీనికోసం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్లో ఏకంగా నాలుగువేల కోట్ల రూపాయలను కేటాయించారు.ఇదే సమయంలో రాష్ట్రంలో అమలవుతున్న రైతు బీమా పథకం గురించి కూడా ఆసక్తికర చర్చ జరుగుతోంది.

## రికార్డుల రారాజు "మోడీ"

### చామ్లింగ్‌ను దాటేసి సుదీర్ఘకాలం పాలించిన నేతగా రికార్డు



**న్యూఢిల్లీ:** భారత రాజకీయ చరిత్రలో అరుదైన మైలురాయిని అధిగమిస్తూ ప్రధాని చీఘీతీవఅనతీఘ వీశీఅఱ సరికొత్త రికార్డు సృష్టించారు. ఆదివారం, మార్చి 22, 2026 నాటితో దేశ ప్రభుత్వాధిపతిగా అత్యధిక కాలం పనిచేసిన నాయకుడిగా నిలిచారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమైన ఆయన ప్రయాణం నుంచి ప్రధానిగా కొనసాగుతూ మొత్తం 8,931 రోజులపాటు అధికారంలో కొనసాగడం విశేషం. ఈ క్రమంలో సిక్కిం మాజీ ముఖ్యమంత్రి పేరిట ఉన్న 8,930 రోజుల రికార్డును అధిగమించారు.సుదీర్ఘ ప్రజాసేవకు ప్రతీక..ఈ రికార్డు కేవలం సంఖ్య మాత్రమే కాదు... దశాబ్దాలపాటు నిరంతర ప్రజాసేవ, నాయకత్వానికి నిదర్శనమని బీజేపీ నేతలు కొనియాడుతున్నారు. 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తూ వస్తున్నారు. ముఖ్యమంత్రిగా ఎక్కువకాలం పనిచేసిన అనుభవంతో ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన అరుదైన నాయకుడిగా కూడా మోడీ గుర్తింపు పొందారు.మోడీ గుజరాత్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన సమయంలో రాష్ట్రం తీవ్ర సంక్షోభంలో ఉంది. భూకంపం, కరువు, తుఫానులు, రాజకీయ అస్థిరత వంటి సమస్యలు రాష్ట్రాన్ని దెబ్బతీశాయి. అయితే ఈ సవాళ్లను అవకాశాలుగా మార్చుకుని అభివృద్ధి దిశగా నడిపించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. వ్యవసాయం, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల రంగాల్లో గుజరాత్‌ను దేశంలోనే అగ్రస్థానానికి తీసుకెళ్లారు.నాయకత్వంలో మోదీ 2014, 2019, విజయం సాధించారు.

## ట్రంప్ అల్టిమేటం వేళ హార్మూజ్ పై ఇరాన్ కీలక నిర్ణయం



**ఇరాన్:** ఇరాన్ పై అమెరికా–ఇజ్రాయెల్ ఉమ్మడిగా ప్రారంభించిన యుద్ధం నాలుగోవారానికి చేరుకుంది. మరోవైపు ఇరాన్ మెడలు వంచాలన్న వీరి వ్యూహాలు ముందుకు సాగడం లేదు. అదే సమయంలో ఇరాన్ గల్ఫ్ దేశాలతో పాటు ఇతర ప్రపంచ దేశాలకూ చుక్కలు చూపిస్తోంది. దీంతో అమెరికాపై ఒత్తిడి అమాంతం పెరిగిపోతోంది. దీంతో చేసేది లేక ఇరాన్ 48 గంటల్లో హార్మూజ్ జలసంధి తెరవకపోతే వారి విద్యుత్ కేంద్రాలపై దాడులు చేస్తామని ట్రంప్ డెడ్ లైన్ ఇచ్చారు. దీనిపై ఇరాన్ స్పందించింది.ఓవైపు అమెరికా, మరోవైపు ఇతర ప్రపంచ దేశాలూ హార్మూజ్ జలసంధిని తెరిచి తమ ఆర్థిక వ్యవస్థలు కుప్పకూలకుండా చూడాలని అర్థిస్తున్న వేళ ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకూ హార్మూజ్ జలసంధిలో దాదాపు అన్ని నౌకల్ని అడ్డుకుంటున్న ఇరాన్.. ఇప్పుడు కేవలం శత్రుదేశాలు (అమెరికా–ఇజ్రాయెల్, వారికి సహకరిస్తున్న దేశాలు) మినహా మిగిలిన దేశాల నౌకలకు ఎలాంటి ఆటంకాలు కల్పించబోమని వెల్లడించింది.

# హరీష్ కు రేవంత్ ఘాటు కౌంటర్

# సిద్దిపేటకు మంత్రి ఆఫర్..

**హైదరాబాద్ :**ఆయిల్ పామ్ కంపెనీ ఇక్కడున్న ఎమ్మెల్యే కోసం కాదు, రైతుల కోసమని సిద్ధిపేట రైతు ఉత్సవాల్లో బీఆర్ఎస్ నేత హరీష్ రావు ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. తాను వివక్ష చూపనని, తనది వివక్ష చూపే తత్వం కాదని తేల్చేశారు. తాము పేదల కోసం పని చేస్తాం తప్ప, రాజకీయ నాయకుల కోసం కాదన్నారు. వివక్ష గురించి మాట్లాడాలంటే ఆనాడు కొడంగల్ కు ఎన్ని నిధులు ఇచ్చారో చర్చిద్దాం రండి అంటూ సవాల్ విసిరారు. పదేళ్లు ప్రజలు మిమ్మల్ని ఆశీర్వదించారు, ఇప్పుడు పదేళ్లు ప్రజలు మమల్ని ఆశీర్వదిస్తారన్నారు. 2029 లో మళ్లీ అధికారం మాదే అని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.వచ్చే ఎన్నికల్లో సిద్ధిపేటలో ఎమ్మెల్యేగా గెలిపించిన వాళ్లను మంత్రిని చేసే బాధ్యత మా మంత్రులు వివేక్, దామన్నకు అప్పగిస్తున్నానని రేవంత్ రెడ్డి ప్రకటించారు. కొన్నేళ్లుగా ఈ ప్రాంతంలో ఒకే కుటుంబం నుంచి శాసన ఎమ్మెల్యేలుగా ఉంటు న్నారని,ఇతరులకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. మార్పు చేసి చూడండి, మంచి జరుగుతుందో లేదో చూడాలన్నారు. మీరు అడ్డుకుంటే ఏదీ ఆగదంటూ బీఆర్ఎస్ నేతలపై వ్యాఖ్యలు చేశారు. మళ్లీ 2029 లో వస్తాం, సిద్ధిపేటలో గెలిపించిన వ్యక్తిని మంత్రిని చేస్తామన్నారు. సిద్ధిపేటను 119 నియోకవర్గాలతో సమానంగా చూస్తామని, ఎలాంటి వివక్ష చూపాల్సిన అవసరం లేదన్నారు.ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం సుభిక్షంగా ఉండదని తాను బలంగా నమ్ముతానన్నారు. అందుకే రైతుల సంక్షేమం విషయంలో ఎక్కడా లోటు రాకుండా రైతుల కళ్లలో ఆనందం చూడాలని రైతు భరోసా నిధులు విడుదల చేశామన్నారు.45 రోజుల్లో మూడు విడతలుగా 9 వేల కోట్లు చేస్తున్నామన్నారు.



## కవిత ఎఫెక్ట్ కల్తీ ఆహారంపై రంగంలోకి ప్రత్యేక బృందం

**హైదరాబాద్ :**మీరు తినే పన్నీర్ నకిలీది కావచ్చు.. మీరు ఆర్డర్ చేసే చికెన్ కుళ్లిపోయినది కావచ్చు.. చివరికి మీ రోజువారీ టీ పొడి, అల్లం వెల్లుల్లి పేస్టులో కూడా కల్తీ రసాయనాలు ఉండొచ్చు. తెలంగాణలో గత కొంతకాలంగా వెలుగులోకి వస్తున్న ఆహార కల్తీ వ్యవహారాలు సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇంకా హైదరాబాద్ మహానగరంలో పరిస్థితి ఇంకా దారుణంగా ఉంది. ఈ నేపథ్యంలో కల్తీ మాఫియా గుట్టు రట్టు చేసేందుకు హైదరాబాద్ పోలీసులు " నగరంలో కలకలం రేపుతున్న కల్తీ దందాగత కొన్ని రోజులుగా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో జరిగిన దాడుల్లో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. ఖైరతాబాద్‌లో దాదాపు 3000 కిలోల కల్తీ పన్నీర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పార్సీగుట్టలో అనారోగ్యకరమైన వాతావరణంలో నిల్వ ఉంచిన 800 కిలోల పాడైపోయిన చికెన్‌ను పట్టుకున్నారు. బోరబండతో పాటు లాలాపేటలో కూడా నాణ్యత లేని వస్తువులు, అసిటిక్ యాసిడ్ వంటి రసాయనాలతో తయారు చేస్తున్న సుమారు 1900 కిలోల నకిలీ అల్లం వెల్లుల్లి పేస్టును సీజ్




చేశారు. సనత్ నగర్‌లో టీ పొడిలో డస్ట్, కోకో పీట్, కృత్రిమ రంగులను కలిపి విక్రయిస్తున్న ముఠాను పట్టుకున్నారు.నగరవాసుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు హైదరాబాద్ పోలీసులు ఈ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు.

## 100కు పైగా సీట్లతో కేరళలో గెలుపు మాదే: కాంగ్రెస్

**తిరువనంతపురం:** అసెంబ్లీ ఎన్నికల వేళ కేరళ రాజకీయాలు వేడెక్కుతున్నాయి. బీజేపీకి కాంగ్రెస్, రాహుల్ గాంధీ బి–టీమ్ అంటూ కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ చేసిన ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. ఏజెన్సీల నుంచి ఉపశమనం పొందిన విజయన్ ఎలా రాహుల్‌ను ప్రశ్నిస్తారని ఆ పార్టీ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ ప్రశ్నించారు. ఆదివారంనాడిక్కడ మీడియాతో ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ కార్పొరేట్ ప్రయోజనాలపై నిరంతరం పార్లమెంటులో రాహుల్ గాంధీ నిలదీస్తూనే ఉన్నారని చెప్పారు. బీజేపీకి, ఎల్‌డీఎఫ్ సారథ్యంలోని కమ్యూనిస్టు పార్టీకి మధ్య అవగాహన ఉండే అవకాశం ఉందన్నారు. ఇందువల్లే పినరయి విజయన్ ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.



## గరికపాటి వివాదం పద్మశ్రీతో గౌరవిస్తే, దానికి సార్థకత తెచ్చేలా సలహాలు ఇవ్వాలి కానీ అవమానిస్తారా



**హైదరాబాద్ :**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడం పైన ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు చేస్తున్న వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర దుమారంగా మారాయి. ఆయన వ్యాఖ్యల వెనుక ఉద్దేశాన్ని చూడాలని కొందరు చెబుతుంటే, మరికొందరు ఆయన అత్యంత అభ్యంతరకరమైన భాషను ఉపయోగించారని మండిపడుతున్నారు. గరికపాటి స్థాయికి అవి తగిన మాటలు కావని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గరికపాటి విజ్ఞత అది: ఏపీ స్టేట్ ఫుడ్ కమిషన్ చైర్మన్తాజాగా ఈ అంశం పైన ఏపీ స్టేట్ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్ రెడ్డి స్పందించారు. విద్యార్థులకు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అందించడం అనేది రాజకీయ నిర్ణయం కాదని, న్యాయస్థానాల ఆదేశాల మేరకు పేద విద్యార్థులకు ఇది ఒక హక్కుగా మారిందని ఆయన స్పష్టం చేశారు. గరికపాటికి ఈ పథకం వివరాలు పూర్తిగా తెలిసి ఉండకపోవచ్చు అని, ఆయన చేసిన వ్యాఖ్యలను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని పేర్కొన్నారు.మధ్యాహ్న భోజనం పిల్లల జన్మహక్కు అని విలాసం కాదని విజయ్ ప్రతాప్ రెడ్డి తేల్చి చెప్పారు. గతంలో సుప్రీంకోర్టు కూడా ఈ విషయాన్ని స్పష్టం చేసిందన్నారు. ప్రతి పౌరుడికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కు ఉందని, జీవించే హక్కు అంటే కేవలం బతకడమే కాదని గౌరవప్రదంగా ఆరోగ్యకరమైన పోషకాహారం తీసుకుని బ్రతకడం అని ఆయన గుర్తు చేశారు.

## ఆ రైతులకు ఏపీ ప్రభుత్వం చల్లని కబురు..

# మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు

**అమరావతి:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాడి పశువులను పోషించే వారికి, చిన్న తరహా డెయిరీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పట్టణ ప్రాంతాలలో పశుపోషణ ప్రోత్సాహానికి, రైతులపై ఆర్థిక భారాన్ని తగ్గించడానికి ప్రభుత్వం బెటర్మెంట్ మరియు డెవలప్మెంట్ చార్జీలను రద్దు చేసింది. ఇక ఈ నిర్ణయం పశు పోషకులకు, చిన్న తరహా డెయిరీలు నిర్వహించే వారికి శుభవార్త అని చెప్పవచ్చు.పట్టణ ప్రాంత డెయిరీలకు, పశు పోషకులకు చార్జీల నుంచి పూర్తి మినహాయింపు

రాష్ట్ర వ్యవసాయ పశుసంవర్ధక శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు ఈ నిర్ణయం తాలూకు వివరాలను వెల్లడించారు. పురపాలక మరియు పట్టణ అభివృద్ధి శాఖ జారీ చేసిన జీవో ప్రకారం పట్టణ, స్థానిక అభివృద్ధి సంస్థల పరిధిలోని డెయిరీలు, గొర్రెలు, మేకలు, పందుల యూనిట్లు, ఇతర పశుసంవర్ధక ఫారాలకు ఈ చార్జీల నుంచి పూర్తి మినహాయింపు ఉంటుంది.

పశు పోషణపైన ఆధారపడిన రైతులకు ఆర్థిక భారం



తగ్గుతుందన్న మంత్రి

పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేయడంలో భాగంగా తాము ఈ నిర్ణయం తీసుకున్నట్టు, ఇది పశు పోషకులకు, చిన్న రైతులకు ఊరటనిస్తుందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల పట్టణాలలో పశు పోషణపైన ఆధారపడిన రైతులకు ఆర్థిక భారం తగ్గుతుందని, వారి జీవన ప్రమాణం మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇది స్వయం ఉపాధిని కల్పించడంతోపాటు ఆర్థిక సమృద్ధికి కూడా దారితీస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

భవన అనుమతి కోసం లైసెన్సు రుసుమును గ్రామాల స్థాయికి తగ్గించిన సర్కార్ఈ ఫామ్ లను ఏర్పాటు చేయడానికి భవన అనుమతి కోసం లైసెన్సు రుసుమును అర్బన్ లో కూడా గ్రామపంచాయతీలకు సమానంగా నిర్ణయించారు. ఈ చర్య పట్టణ ప్రాంతంలో ఉన్న పశు పోషకులకు ఎంతగానో ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు గత జూన్లో ఇచ్చి

# ఉగాది స్వర్ణ నంది పురష్కారం అందుకున్న తోకల రమేష్




**నమస్తే భారత్, అశ్వాపురం, మార్చి 22**
మండలం లోని మల్లెలమడుగు గ్రామానికి చెందిన ప్రముఖ కోలాట మాస్టర్, కవి, గాయకుడు ఐటీసీ ఉద్యోగి తోకల రమేష్ ఖమ్మంలోని రాముల వారి ఆలయ ప్రాంగణంలోని రామగిరి ఫంక్షన్ హాల్ నందు అత్యంత వైభవంగా నిర్వహించిన ఉగాది స్వర్ణ నంది పురస్కారాల వేడుకల్లో ప్రతిష్టాత్మక “స్వర్ణ నంది ఉగాది పురస్కారం” అందుకున్నారు. ఈ సందర్భంగా సభా వేదికపై ప్రముఖ దర్శకులు, రచయిత, నటులు, ఎన్ కాంతేశ్వరరావు, సినీ రచయిత కోమాకుల సీతారాములు , ఉత్తమ కవిరత్న తోటమళ్ళ సురేష్ బాబు ,ఈటీవీ పాడుతా తీయగా న్యాయ నిర్ణేత రాజబాబు ఆయనను సత్కరించి, శాలువాతో ఘనంగా సన్మానించి, స్వర్ణ నంది జ్ఞాపిక తోపాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయి, జీవితంలో ఎన్నో కష్టాలు పడుతూ , స్వయంకృషితో ఎదిగిన రమేష్ ఈరోజు తన రచనలు, జానపద కోలాటం ద్వారా సమాజంలో ఒక ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్నారని, ఐటీసీ ఉద్యోగిగా కొనసాగుతూ సామాజిక సేవలను అందిస్తూ, ప్రముఖ జానపద కోలాటం మాస్టర్ గా గ్రామీణ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుతూ, కొత్త తరాలకు పరిచయం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ఉద్యోగంతో పాటు కళా, సాహిత్య, సామాజిక సేవా రంగాల్లో ఆయన చేసిన కృషి విశేషమైనది కొనియాడారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత తోకల రమేష్ మాట్లాడుతూ..“ఈ అవార్డు నా గురువులకు, ఐటీసీ వారికి అంకితం చేస్తున్నానని అన్నారు. ఇకముందు కూడా కళా, సాహిత్య, సామాజిక సేవల ద్వారా సమాజానికి మరింత సేవ చేయాలని సంకల్పిస్తున్నాను” అని తెలిపారు. స్వర్ణ నంది ఉగాది పురస్కారం అందుకోవడం ద్వారా తోకల రమేష్ మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గ్రామస్తులు, తోటి ఉద్యోగులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఖమ్మం అధ్యక్షులు కురవిళ్ల ప్రవీణ్ , బలగం ఫేమ్ కుర్తానందం ,గౌరవ అధ్యక్షులు డాక్టర్ పాలకుర్తి కృష్ణ , కన్వీనర్ ప్రముఖ కమెడియన్ మొగిలి గుణకర్, కో కన్వీనర్ సినీ నటులు నాగ సాయి, డైరెక్టర్ రవి తోప్, గాయకులు కోదాడ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులుగా ఇల్లూరు లక్ష్మయ్య ఏకగ్రీవ ఎన్నిక




**నీల రవీందర్ హర్షం**
నమస్తే భారత్ షాద్ నగర్ మార్చ్ 22:?షాద్ నగర్, రంగారెడ్డి జిల్లా: ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులుగా శ్రీ అన్న ఇల్లూరు లక్ష్మయ్య ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం పట్ల రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం కోశాధికారి ప్రముఖ సామాజిక కార్యకర్త నీల రవీందర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ఇల్లూరు లక్ష్మయ్య కి హృదయపూర్వక అభినందన మందారాలు తెలియజేశారు.?ఈ సందర్భంగా నీల రవీందర్ మాట్లాడుతూ నిరాడంబర మూర్తి, సేవా తత్పరులు అయిన శ్రీ ఇల్లూరు లక్ష్మయ్య ఈ అత్యున్నత పదవిని చేపట్టడం మన వైశ్య జాతికే గర్వకారణం. ఆర్యవైశ్య సమాజం యొక్క అభ్యున్నతి కోసం, కుల బాంధవుల ఐక్యత కోసం వారు చేస్తున్న కృషి అనన్యం. వారి అనుభవజ్ఞుడైన నాయకత్వంలో ఆర్యవైశ్య మహాసభ సామాజికంగా, ఆర్థికంగా మరియు రాజకీయంగా మరింత బలోపేతం అవుతుందని ఆశిస్తున్నాను.

# పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో హ్యాపీ సండే సందడి

**- ప్రజలతో కలసి ఆనందోత్సాహాలు**





**నమస్తే భారత్ షాద్ నగర్ మార్చ్ 22:** షాద్‌నగర్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా హ్యాపీ సండే కార్యక్రమం గౌరవ చైర్మన్ బస్వం అధ్యక్షతన మినీ స్టేడియంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా యోగా, కరాటే, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను ఆకట్టుకున్నారు. యోగా గురువులు ఆరోగ్యంపై అవగాహన కల్పించగా, షాద్ నగర్ లోని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ విద్యార్థులు కరాటే బృందం తమ ప్రతిభతో అలరించింది. ఈ కార్యక్రమంలో గౌరవ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నృత్య కళాకారులు, మిమిక్రీ ఆర్టిస్టులు తమ ప్రదర్శనలతో సందడిని మరింత పెంచారు. కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన ప్రజలు ‘హ్యాపీ సండే’ను ఆనందంగా, ఉత్సాహంగా గడిపారు. ప్రజలకు వినోదంతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమం విజయవంతమైందని షాద్‌నగర్ పురపాలక సంఘం కమిషనర్ సునీత రెడ్డి తెలిపారు.

# యువ చైతన్య యూత్ అసోసియేషన్ పాలకుర్తి ఆధ్వర్యంలో యువత స్వచ్ఛత, సేవా కార్యక్రమం





**నమస్తే భారత్ :-పాలకుర్తి** భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మేరా యువ భారత్ వరంగల్, తెలంగాణ.సహకారంతో శహీది దివస్ ను పురస్కరించుకుని శ్రమదాన్ కార్యక్రమం యువ చైతన్య యూత్ పాలకుర్తి వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం దేశ స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించడం మరియు యువతలో సామాజిక బాధ్యత భావాన్ని పెంపొందించడం. మేరా భారత్ మేరీ జిమ్మేదారి. అనే నినాదంతో యువత స్వచ్ఛత, సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు.ఈ శ్రమదాన్ కార్యక్రమంలో యువ చైతన్య యూత్ అసోసియేషన్ పాలకుర్తి ఆధ్వర్యంలో యువత, వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమాలు చేపట్టారు. ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ సామాజిక బాధ్యతను గుర్తు చేశారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# టేకులపల్లిలో వంట గ్యాస్ కష్టాలు.. 5 రోజులు దాటినా అందని సిలిండర్!

**- బుకింగ్ ఉన్నా డెలివరీలో తీవ్ర జాప్యం**
**- ఏజెన్సీల నిర్లక్ష్యంపై వినియోగదారుల ఆగ్రహం**
**- అధికారుల పర్యవేక్షణ కరువు.. ఆందోళన బాటలో స్థానికులు**




**నమస్తే భారత్,టేకులపల్లి:మార్చి 22**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల పరిధిలో వంట గ్యాస్ సరఫరా వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది.సామాన్య ప్రజలకు నిత్యవసరమైన గ్యాస్ సిలిండర్ బుక్ చేసి ఐదు రోజులు గడుస్తున్నా,నేటికీ వినియోగదారులకు చేరకపోవడంతో మండల వ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి.నిబంధనల ప్రకారం బుకింగ్ చేసిన 24 నుండి 48 గంటల్లోపు సిలిండర్ అందజేయాల్సి ఉండగా,టేకులపల్లిలో మాత్రం ఐదు రోజులు దాటినా ఊసే లేకపోవడం గమనార్హం.ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ ప్రక్రియ సజావుగా సాగుతున్నా, క్షేత్రస్థాయిలో సిలిండర్ల పంపిణీలో మాత్రం తీవ్ర జాప్యం జరుగుతోంది.”మేము సకాలంలో బుక్ చేస్తున్నాం, మెసేజ్‌లు కూడా వస్తున్నాయి.. కానీ సిలిండర్ మాత్రం ఇంటికి రావడం లేదు” అని స్థానిక గృహిణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏజెన్సీ కార్యాలయానికి వెళ్లి ప్రశ్నిస్తే, అక్కడ సిబ్బంది నుండి సరైన సమాధానం రావడం లేదని,ఫోన్ చేసినా స్పందన కరువైందని వినియోగదారులు ఆరోపిస్తున్నారు.గ్యాస్ కంపెనీల నిబంధనలను ఏజెన్సీలు తుంగలో తొక్కుతున్నాయి.నిర్ణీత సమయంలో డెలివరీ చేయకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.గ్యాస్ అందక పోవడంతో చాలా కుటుంబాలు హోటళ్లపై ఆధారపడాల్సి వస్తోంది,ఇది పేద,మధ్యతరగతి వర్గాలకు ఆర్థిక భారంగా మారుతోంది.మండలంలో గ్యాస్ సరఫరాను పర్యవేక్షించాల్సిన పౌరసరఫరాల శాఖ అధికారులు మౌనం వహించడంపై విమర్శలు వస్తున్నాయి.ఈ సమస్యపై టేకులపల్లిలోని వివిధ సంఘాల నేతలు స్పందిస్తూ..గ్యాస్ సరఫరాలో జరుగుతున్న జాప్యాన్ని వెంటనే నివారించాలని డిమాండ్ చేశారు. తక్షణమే డెలివరీ వ్యవస్థను క్రమబద్ధీకరించకపోతే,గ్యాస్ ఏజెన్సీల ఎదుట భారీ ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి,టేకులపల్లి మండల వినియోగదారుల ఇబ్బందులను తొలగించాలని వారు కోరారు.“గ్యాస్ కోసం గంటల తరబడి, రోజుల తరబడి ఎదురుచూసే రోజులు పోవాలి. సామాన్యుడికి గ్యాస్ అందుబాటులో లేకపోతే సేవాలాల్ సేన ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఆందోళనలు చేపడతాం.”బాణోత్ కిషన్ నాయక్ (టేకులపల్లి మండల అధ్యక్షుడు, సేవాలాల్ సేన)

# రైతు నేస్తం కార్యక్రమం వీక్షిస్తున్న రైతులు



**నమస్తే భారత్:టేకులపల్లి,మార్చి 22** టేకులపల్లి మండలంలోని ముత్యాలంపాడు ఎక్స్ రోడ్ గ్రామపంచాయతీ రైతు వేదికలో దృశ్య-శ్రవణ మాధ్యమం (వీడియో కాన్ఫరెన్స్) ద్వారా ప్రత్యక్ష ప్రసారం రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించబడింది .తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం, రైతు భరోసా నిధుల విడుదల చేయటం జరిగినది .ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ రైతులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు.ఈకార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్ , మండల అధ్యక్షులు దేవా నాయక్, ఏ ఓ అన్నపూర్ణ, ఏ ఈ ఓ లు శ్రావణి, విశాల,సర్పంచులు కోరం హనుమంతు,బానోత్ పూర్ణ,కంగళ లక్ష్మి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్, లక్కినేని శ్యామ్,పోశాలు,కాలే ప్రసాద్, లక్ష్మయ్య,బానోత్ రవి, నాగేశ్వరావు, నగేష్, సంజయ్,సుఖ్య, అశోక్,బన్సీ లాల్,మూడ్ గణేష్,రైతులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా పోరాడుదాం..



తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ కార్పోరేషన్ స్టోర్స్ ఆఫీసర్స్, అసిస్టెంట్ స్టోర్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యుల సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా పోరాడాలని తీర్మానించారు. తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ కార్పోరేషన్ స్టోర్స్ ఆఫీసర్స్, అసిస్టెంట్ స్టోర్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనం, జనరల్ బాడీ మీటింగ్ ఆదివారం బోడుప్పల్‌లోని హైవా హోటల్లో జరిగింది.రాష్ట్రంలో వివిధ మద్యం డిపోలలో పనిచేస్తున్న ఉద్యోగులు, అబ్కారీ భవన్ ప్రధాన కార్యాలయం ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటిని పరిష్కరించుకోడానికి ఎలా ముందుకు వెళ్లాలి? అనే అంశాలపై దృష్టా సారించారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ హరి కిరణ్‌ను కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా కోరతామని వారు పేర్కొన్నారుతెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ స్టోర్స్ ఆఫీసర్స్, అసిస్టెంట్ స్టోర్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ సమావేశానికి అధ్యక్షుడిగా రామకృష్ణ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్‌లు గంగా, ధీరజ్, లక్ష్మణ్, జనరల్ సెక్రెటరీ యాకూబ్ నాయక్, కోశాధికారి శివకుమార్, కో-ఆర్డినేటర్ ఆనంద కుమార్, విఠల్, ఝాన్సీ, బాలచందర్, తదితరులు పాల్గొన్నారు.

# న్యూడెమొక్రసీ నాయకులను వెంటనే విడుదల చేయాలి



**నమస్తే భారత్:టేకులపల్లి, మార్చి 22** ఖమ్మం ప్రాంతంలోని వెలుగుమట్ల గ్రామంలో ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చివేసిన నేపథ్యంలో వారందరికీ ఇంటి స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా కమిటీ ఖమ్మం పట్టణ బందుకు పిలుపునివ్వడం జరిగిందని. ఇ ట్టి బందును పోలీస్ అడ్డుకొని బీభత్సం సృష్టించి సిపిఐ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు .ఖమ్మం జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య .జిల్లా నాయకులు మందుల రాజేంద్రప్రసాద్. వై. ప్రకాష్ .జానకి .రమేష్ మోహన్ రావు ఇంకా తదితర 50 మందిని అరెస్టు చేశారని వారిని వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఆదివారం సిపిఐ న్యూ డెమోక్రసీ టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో టేకులపల్లి బోడు రోడ్డు సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు .రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్ .సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం పేదవారి ఇళ్లను కూల్చివేసి వారి మనోవేదనను మూట కట్టుకుందని అన్నారు ప్రభుత్వం కొంతమందికి ఇళ్ల పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకొని నిప్పులపై నీళ్లు చల్లినట్లు ప్రజల నుండి వచ్చిన నిరసనను వెనకకు కొట్టిందని అన్నారు. ఇట్టి పరిస్థితుల్లో వెలుగుమట్ల నిర్వాసితులందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి ఇళ్లను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు హైకోర్టు ఆదేశాలను అమలు చేయని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన నాయకులను బాషరత్తుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్య హార్జ్య,భూక్య కీర్యా, బానోత్ వెంకటరామ్, గుగులోత్ రామచంద్రు, భూక్య సైదులు, ఈసం సందీప్,రఫీ తదితరులు పాల్గొన్నారు.


# చైత్ర శుద్ధ చవితి మాసంలోకి ప్రవేశించి భక్తుల సంఖ్యను మరింత పెంచుతుందని పురోహితులు: రామవజల రవికుమార్

**నమస్తే భారత్ భద్రాద్రి కొత్త గూడెం బ్యూరో (మూర్తి)** భద్రాచలం దివ్య క్షేత్రంలోని పుణ్య గోదావరి స్నాన ఘట్టాల వద్ద నిర్వహిస్తున్న గోదావరి హారతి పరాభవ నామ సంవత్సరం చైత్ర శుద్ధ చవితి మాసంలోకి ప్రవేశించి భక్తుల సంఖ్యను మరింత పెంచుతుందని పురోహితులు రామవజల రవికుమార్ అన్నారు. ఆదివారం నాడు సాయంత్రం శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య క్షేత్రం భద్రాచలంలోని గోదావరి కరకట్ట ప్రదేశాలలో జరిగిన నదీహారతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ చైత్ర శుద్ధ చవితి రోజు చాలా విశేషమైనదని, చైత్ర శుద్ధ చవితి ఆదివారం దివ్య క్షేత్రం భద్రాద్రిలో నిర్వహిస్తున్న గోదావరి హారతి కూడా చాలా విశిష్టమైనదని ఆయన అన్నారు. అనంతరం పురోహితులు గోదావరి హారతి విశేషాలను మరియు చైత్ర శుద్ధ చవితి మాసానికి సంబంధించిన విశిష్టతను భక్తులకు తెలిపి, గణపతి పూజ, దీపోత్సవం భక్తులచే సృష్టింప చేసి, పూజా ద్రవ్యాలతో గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేసి లోక కళ్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహత్కార్యములో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామానుగ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందుతున్నారని ఆయన అన్నారు. అనంతరం శాంతి మంత్ర పఠనం జరిపి సిరిపురపు అశోక్ కుమార్ శర్మ దంపతులు ప్రసాదం పంపిణీ చేయడం జరిగినదని, నదిహారతి కార్యక్రమానికి పూజా సామాగ్రి రెడీమేడ్ బట్టల షాప్ అసోసియేషన్ భద్రాచలం వారు అందించారని ఆయన అన్నారు.గోదావరి నదిహారతి ప్రారంభానికి ముందు తెలంగాణ రాష్ట్రం అనిల్ అకాడమీ ఆర్ట్స్ నిత్య భారతి కళాశాల హైదరాబాద్ నుండి వచ్చిన బాల బాలికలు చక్కటి నృత్య ప్రదర్శనతో భక్తులకు అలరించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ వరలక్ష్మి వెంకటేశ్వర్లు, పురోహితులు సురేష్ శర్మ,అశోక్ కుమార్ శర్మ, వీరభద్ర శర్మ, రామాచార్యులు, ప్రసాద్ శర్మ, ఫణి కుమార్ శర్మ, కృష్ణ శర్మ, తేజ శర్మ, స్వచ్ఛంద సంస్థలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# కరెంట్ బిల్లు ఎక్కువగా వస్తోందా? - అయితే 'బిజిలీ ఆడిటర్' మీ వద్ద ఉండాల్సిందే




**హైదరాబాద్ :** ఎండాకాలం వచ్చేసింది. పిల్లలకు సెలవుల ప్రభావంతో ఫ్యాన్లూ ఏసీలూ, టీవీల వాడకం విపరీతంగా పెరిగిపోతుంది. సహజంగానే ఈ రెండు మూడు నెలలూ కరెంటు బిల్లు కాస్త ఎక్కువగా పెరుగుతుంది. కానీ ఆ చిల్లు ప్రతి వేసవిలో ఉన్నట్టే ఉంటే ఫర్వాలేదు. ఒకేసారి మూడు నాలుగు రెట్లు ఎక్కువైతే మీరు ఏం చేస్తారు? డిస్కం వాళ్లు కూడా దాన్ని ఏం చేయలేమంటే ఎవరితో బాధను చెప్పుకుంటారు? ఇలాంటి సమస్యల్నే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్? టెక్నాలజీ సాయంతో పరిష్కరిస్తోంది భారత్ స్మార్ట్ సర్వీసస్! అనే సంస్థ. కరెంటు ఆడిటర్స్?గా పనిచేస్తున్న ఈ హైదరాబాదీ సంస్థ అందిస్తున్న సరికొత్త సేవలను తెలుసుకోండి.

హైదరాబాద్ కూకట్‌పల్లిలో ఓ మూడు బెడ్‌రూం ఫ్లాట్‌లో ఓ కుటుంబం ఉంటుంది. మామూలుగా రూ.7 వేల రావాల్సిన పవర్ బిల్లు ఆరు నెలల కిందట రూ.25 వేలు వచ్చింది. ఎలక్ట్రీషియన్‌ని పిలిస్తే అన్నీ బాగానే పనిచేస్తున్నాయనీ ఒకసారి మీటర్ మార్చి చూడమనీ అన్నాడు. అది మార్చినా సరే, తర్వాతి నెలా కూడా అంతే బిల్లు వచ్చింది! దాంతో వాళ్లు నేరుగా సంబంధిత డిస్కమ్‌కి ఫిర్యాదు చేశారు. వాళ్లు ఒకసారి చెక్‌చేసి తమ సైడు నుంచి సమస్యేమీ లేదన్నారు కానీ ఈసారీ బిల్లు పాతికవేలు దాటి షాక్ ఇచ్చింది.విద్యుత్తు లీకేజీ సమస్య : అప్పుడే ఆ కుటుంబం భారత్ స్మార్ట్ సర్వీసస్‌ను సంప్రదించింది. ఆ సంస్థ నిపుణులు ఏఐతో పనిచేసే అత్యాధునిక టెక్నాలజీతో రంగంలోకి దిగారు. అవి ఈ కుటుంబం వాడకుండా తాళం వేసి ఉన్న మూడో గదిలో సమస్య ఉన్నట్టు చూపించాయి. అందులోకి వెళ్లి చూస్తే లోపల ఏసీకి వెళ్లాల్సిన కరెంట్? లీక్(షార్ట్) అవుతోందని తెలిసింది. అంటే, ఏసీ ఆన్‌లో లేకపోయినా కరెంటు అక్కడికి పాస్ అవుతోందన్నమాట! ఆ లీకేజీ న్యూట్రల్‌లోనే జరగడం వల్ల షాక్ రావడం లేదన్నమాట. దాంతో దానిని ఎవరూ పసిగట్టలేకపోయారు. అలా రోజూ 13 యూనిట్‌ల కరెంటు వృథాగా పోతుందని తేల్చారు ఆ సంస్థ నిపుణులు. దాన్ని సవరించగానే వాళ్ల బిల్లు ఎప్పట్లాగే రూ.7 వేలు రావడంతో ఊపిరి పీల్చుకున్నారు.ఫ్రిజ్?లోని కంప్రెసర్ సమస్య : ఆయన ఒక కార్మికుడు. వాళ్లింటికి మామూలుగా నెలకు 120 యూనిట్‌లు ఖర్చయ్యి సుమారు రూ.500 బిల్లు వచ్చేది. వరసగా మూడు నెలలు 260 యూనిట్‌లు వినియోగం అయ్యి ఏకంగా రూ. 1200 రావడంతో బెంబేలెత్తిపోయారు. భారత్ స్మార్ట్ సర్వీసస్ సంస్థని సాయం అడిగితే వాళ్లు వచ్చి పది నిమిషాల్లోనే ఫ్రిజ్‌లోని కంప్రెసర్‌లో సమస్య ఉందని చెప్పారు. మామూలుగా రోజూ ఒక్క యూనిట్ మాత్రమే తీసుకోవాల్సిన ఫ్రిజ్ 3.5 యూనిట్‌ల కరెంటుని లాగేస్తోందనీ తేల్చారు!ఎలుక వల్ల రూ.12 లక్షల కరెంట్ బిల్లు : హైదరాబాద్ కొంపల్లిలో సీలింగ్ ఫ్యానులు తయారుచేసే యాష్ ఇంటర్నేషనల్ సంస్థకైతే నెలకి రూ.80 వేలు రావాల్సిన బిల్లు ఏకంగా భారీగా రూ.12 లక్షలకి చేరింది. ఒక్కసారిగా భయపడిపోయిన యజమానిని భారత్ స్మార్ట్ సర్వీసెస్ సంస్థ కాపాడింది. వోల్టేజ్ హెచ్చు తగ్గుల్ని సవరించాల్సిన ఏపీఎఫ్‌సీ(ఆటోమెటిక్ పవర్ ఫ్యాక్టర్ కంట్రోలర్) యంత్రంలో ఎలుక దాడివల్ల కరెంటు లీకేజీ అవుతోందని పసిగట్టి బిల్లుని మామూలు పరిస్థితికి తీసుకొచ్చారు.ఇలా చేస్తారు : భారత్ స్మార్ట్ సర్వీసస్ సంస్థ తెలుగు రాష్ట్రాల్లో గత మూడేళ్లుగా ఇలాంటి 'కరెంట్ ఆడిటింగ్' సేవల్ని విస్తృతంగా అందిస్తోంది. ఇందుకుగాను రూ. వెయ్యి వరకూ ఛార్జ్ చేస్తుంది. అంతేకాదు, సగటు వినియోగదారులు తమకు తామే విద్యుత్తు పరికరాల తీరుతెన్నుల్నీ, రోజువారీ వినియోగాన్నీ తెలుసుకోవడానికని సరికొత్త అత్యాధునిక పరికరాలను అందిస్తోంది. వాటిల్లో స్మార్ట్ ప్లగ్ అనేదానిని టీవీ, ఫ్రిజ్, ఏసీ, గీజర్ వంటి వాటికి కనెక్ట్? చేస్తే వాటి బాగోగుల్ని అంచనా వేస్తూ ఉంటుంది.అవి అవసరానికన్నా ఎక్కువ విద్యుత్తుని తీసుకుంటే మనల్ని వెంటనే అలర్ట్ చేస్తుంది. ఉదాహరణకు ఓ గీజర్ ఉందనుకుందాం. అది నీటిని పూర్తిస్థాయిలో వేడి చేయడానికి 13 నిమిషాలు తీసుకుంటే. ఎండాకాలంలో అంత వేడి అవసరంలేదు ఉండదు. అందువల్ల ఆరునిమిషాలు పనిచేస్తే చాలు. ఈ పరికరంతో ఆ మేరకు గీజర్ పనిచేసే సమయాన్నీ, వినియోగించాల్సిన యూనిట్‌లనీ ముందే సెట్ చేయొచ్చు.బిజిలీ ఆడిటర్ ఉంటే చాలు : ఇలా ఏదో ఒక పరికరానికే పరిమితం కాకుండా ఓ ఇంటికి కావాల్సిన మొత్తం పవర్? సిస్టంను పర్యవేక్షించడానికి బిజిలీ ఆడిటర్ అనే పరికరాన్ని కూడా తీసుకొచ్చింది. అంతేకాదు, తమ యాప్ ద్వారా ఉచితంగా సర్వీసెస్?ను అందిస్తోంది భారత్ స్మార్ట్ సర్వీసస్. వినియోగదారులు చివరగా వచ్చిన తమ కరెంటు బిల్లునీ, వారంలో ఓ రెండుసార్లు మీటర్ రీడింగ్‌నీ ఫొటో తీసి ఈ యాప్‌లో అప్‌లోడ్ చేస్తే చాలు మన కరెంటు బిల్లు తీరుతెన్నుల్ని అలా చిటికెలా చెప్పేస్తుంది. భవిష్యత్తులో రాబోయే బిల్లును కూడా అంచనా వేస్తుంది.

# సీఎంఆర్ఎఫ్ సాయం పేదలకు వరం


**- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**నమస్తే భారత్ :-తొర్రూరు**
సీఎంఆర్ఎఫ్ సాయం పేదలకు వరం అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 44,పట్టణానికి చెందిన 9 మంది లబ్ధిదారులకు రూ.20,20,500 లక్షల విలువచేసే చెక్కులను ఆదివారం పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పంపిణీ చేశారు.తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్,ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసానిస్తోందని అన్నారు.నిరుపేదల వైద్య ఖర్చులకు



ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా అందిస్తున్న సాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.నిరుపేదల ఇబ్బందులు గుర్తించి సీఎంఆర్ఎఫ్ సాయం తక్షణ మంజూరుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ప్రకటించారు. పేదల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం వినూత్నమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్,కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కౌన్సిలర్ ముద్దసాని సురేష్, నాయకులు పింగిలి ఉష,ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, ముద్దం విక్రమ్ రెడ్డి,బసన బోయిన రాజేష్ యాదవ్,ముద్దం మహబూబ్ రెడ్డి, ప్రతి కంఠం దేవేందర్ రాజు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో కొనసాగే పరిస్థితి లేదు..



T. Jeevan Reddy
Ex. Minister

H.No. 7-6-258, Ashok Nagar,
JAGTIAL - 505 327,
Dist. Jagtial (T.G.)
Cell : 94400 71330

విజ్ఞప్తి..

నాలుగు దశాబ్దాలకుపైగా, నాతో కలిసి ప్రయాణం చేసిన రాజకీయ సహచరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులకు..

గత 20 మాసాల నుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న పరిణామాలను మీరు గమనిస్తున్నారు.

ఈ పరిస్థితులలో, ఇంకనూ అవమానాలకు గురి అవుతూ, మానసిక క్షోభతో, కాంగ్రెస్ పార్టీలో కొనసాగటం సాధ్యంకాని పరిస్థితులలో, 25-03-2026 రోజున భవిష్యత్ ప్రణాళిక కోసం JAGTIAL పట్టణం Gollapalli Road, BANDARI GARDEN లో ఉదయం 10=00 గంటలకు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని, మీ సలహాలు, సూచనలతో, నా భవిష్యత్, రాజకీయ ప్రస్థానంలో మీ తోడు, అండదండలతో, నాకు మానసిక స్థైర్యం కలిగిస్తు, మార్గదర్శకం కాగలరని మనవి.

సదా మీ తోడు కోరే..

జీవన్ రెడ్డి

**జగిత్యాల జిల్లా :** 25 న అభిమానులు..శ్రేయోభిలాషులతో సమావేశం.. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా ..
నాలుగు దశాబ్దాల అనుబంధం తెంచుకోవడం నాకు బాధాకరమే.
శాసన మండలి లో ఒంటరి పోరాటం చేసిన..
అధికారం లో ఉన్న ప్రజల పక్షం నిలబడి పోరాటం చేసిన..
తుమ్మడి హేట్టి బ్యారేజ్ నిర్మాణం జాప్యం తో తెలంగాణ రాష్ట్రం పై తీవ్ర ప్రభావం..
మాజీ మత్రి జీవన్ రెడ్డి..
జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడరు.
20 మాసాల నుండి జగిత్యాల లో జరుగుతున్న పరిణామాలు కాంగ్రెస్ లో కొనసాగటం ఆలోచించుకునే పరిస్థితి కల్పించాయి.
నా సమస్యకు పరిష్కారం లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ లో కొనసాగటం సాధ్యం కాదు అని అభిప్రాయానికి వచాను..
నాలుగు దశాబ్దాల అనుబంధం తెంచుకోవ బాధాకరం..
అది నుండి ప్రజల పక్షం నిలబడి
అధికార పార్టీ లో ఉండి కూడా పోరాటం చేసిన.
ఉమ్మడి రాష్ట్రంలో వై ఎస్ రాజశేకర్ రెడ్డి సకాలంలో రుణాలు చెల్లించిన వారికి ప్రోత్సాహకంగా రూ.5000 చెల్లిస్తామని హామీ ఇచి, జగిత్యాలలో అమలు చేయకపోవడంతో రైతులకు ప్రోత్సాహకం అందించాలని మంత్రి గా ఉండి కూడా ధర్నా చేసిన అని గుర్తు చేసిన.
ఎలెక్ట్రిసిటీ అదనపు బిల్లు ఉపసంహరించాలని ఎమ్మెల్సీగా ఉండి కూడా ఉద్యమించిన.
నా సమస్యకు పరిష్కారం లేకపోవడంతో
శ్రీధర్ బాబుతో అనుబంధం తో మాట్లాడారు.
నా సమస్యకు ఎవరి వద్ద పరిష్కారం లేదు..





పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకుండా చూడాలని సూచించాను.
ప్రతిపక్ష పార్టీ గా దశాబ్ద కాలంగా పని చేసి, అధికారం వచ్చిన తర్వాత మా హక్కులు కాలారాస్తుంటే ఎంతకాలం భరించాలి.
కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపు దారులు పార్టీ నీ నడిపిస్తున్నారు.
రాజకీయమే గౌరవం కోసం.. ఆ గౌరవం లేకపోవడంతో పార్టీ లో కొనసాగటం వల్ల ప్రయోజనం ఏమిటి..
నా పరిస్థితి వివరించిన తర్వాత శ్రీధర్ బాబు కూడా సమాధానం చెప్పలేకపోయారు.
జగిత్యాలలో కాంగ్రెసు ను ఐక్యంగా నిలపడానికి ఎంతో మంది కార్యకర్తలు, నాయకులు అండగా నిలవడంతో ఈ స్థాయిలో ఎదిగిన.టీడీపీ పాలనలో సైతం లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది.
2014 లో కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాం.
ఓడిన ఎన్నడూ నాకు ఓటమి అనే భావన రాకుండా.. కార్యకర్తలు.. అభిమానులు..
మున్సిపల్ ఎన్నికల్లో కార్యకర్తల హక్కుల కోసం పోరాటం చేసిన.
నాలో అసహనం పెరుగుతుంది..
ప్రత్యర్థి పై పోరాటం చేయటం...సహజం కానీ
సొంత పార్టీ పై పోరాటం చేయటం ఎంత బాధాకరం..
మున్సిపల్ ఎన్నికల్లో నేను ప్రతిపాదించిన వారికి టిక్కెట్లు వచ్చిన వారికి ఎన్నికల్లో ప్రచారం చేయలేకపోయిన..
కాంగ్రెస్ లో కొనసాగటం సరి కాదని, వైదొలగాలని అభిప్రాయానికి వచ్చిన.
25 న స్థానిక బండారి గార్డెన్ లో రాజకీయ సహచరులు, అభిమానులు, శ్రేయోభిలాశులతో భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకుంటాం..
రాష్ట్ర నాయకత్వం అధిష్టానం పై నెట్టివేస్తున్నారు.
నాకు అన్యాయం జరగడంలో ఎమ్మెల్యే పాత్ర సైతం ఉంది..
తెలంగాణకు ఆధారం ప్రాణహిత నది.
ప్రాణహిత నీరు వృధాగా పోతున్న నీటిని ఉపయోగించుకోవాలని తుమ్మడి హేట్టి వద్ద నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు.
ఆదిలాబాద్ నుండి రంగారెడ్డి వరకు త్రాగు నీరు, సాగు నీరు



పారిశ్రామిక అవసరాలకు ఆధారం ప్రాణహిత..
తుమ్మడి హేట్టి జాప్యం తో ఉత్తర తెలంగాణ కరువు తలెత్తే ప్రమాదం ఉంది.
ఇంత వరకు మేడిగడ్డ పునరుద్ధరణ చేపట్టడం లేదు..
కాంట్రాక్టర్ మరమాతు పనులు చేపట్టకపోతే ప్రభుత్వమే చేపట్టి, కాంట్రాక్టర్ పై క్రిమినల్ చర్యలు తీసుకోవచ్చు..
తుమ్మడి హేట్టి బ్యారేజ్ నిర్మాణం ఎన్నికల్లో మేనిఫెస్టో లో పేర్కొన్నారు.
ప్రజాహిత అంశాలు విస్మరించడం ఎంత వరకు సమంజసం.
రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపుల ప్రభావం జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ పై ప్రభావం చూపుతుంది.
మంత్రిగా నాకు అర్హత ఉంది .
.. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా..మండలి లో ఒంటరి పోరు చేసిన..
రేవంత్ రెడ్డి.. భట్టి విక్రమార్క లా నేను నా స్థాయిలో పోరాటం చేసిన.
నా సంయమనానికి పరిమితి ఉండదా..
ప్రజాస్వామ్యంలో నా స్వేచకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటున్న..
25 నా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాం..
జగిత్యాల తో నా అనుబంధం ఎవరు తెంచలేరు.. నా చివరి శ్వాస వరకు జగిత్యాల తో అనుబంధం కొనసాగుతుంది.

# ఇక కాంగ్రెస్‌లో ఉండలేను.. పార్టీ వీడటానికి కారణాలపై జీవన్ రెడ్డి లేఖ



హైదరాబాద్ : కాంగ్రెస్‌తో సుదీర్ఘ ప్రయాణానికి జీవన్ రెడ్డి గుడ్ బై చెప్పారు. ఈ నెల 25వ తేదీన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు. ఈ మేరకు పార్టీని వీడటానికి గల కారణాలపై లేఖను విడుదల చేశారు. గత 20 నెలలుగా మానసిక క్షోభను అనుభవిస్తున్నానని జీవన్ రెడ్డి తెలిపారు. అవమానాలు భరిస్తూ కాంగ్రెస్‌లో ఉండలేనని స్పష్టం చేశారు.నాలుగు దశాబ్దాలకు పైగా నాతో కలిసి ప్రయాణం చేసిన రాజకీయ సహచరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులను ఉద్దేశించి జీవన్ రెడ్డి లేఖ రాశారు. గత 20 నెలలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న పరిణామాలను మీరంతా గమనిస్తున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఇంకా అవమానాలకు గురవుతూ.. మానసిక క్షోభతో కాంగ్రెస్ పార్టీలో కొనసాగడం సాధ్యం కాదని అన్నారు. భవిష్యత్ ప్రణాళికపై మార్చి 25వ తేదీన నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. ఇందుకోసం జగిత్యాల పట్టణం గొల్లపల్లి రోడ్డులోని బండారి గార్డెన్‌లో ఉదయం 10 గంటలకు సమావేశం ఏర్పాటు చేశానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాల్గొని మీ సూచనలతో పాటు, రాజకీయ ప్రస్థానంలో మీ తోడు, అండదండలతో, మానసిక స్థైర్యం కలగిస్తూ మార్గ దర్శకంగా నిలవాలని కోరారు.ఇక ఈ నెల 27వ తేదీ నుంచి జీవన్ రెడ్డి గ్రామాల బాట కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిసింది. కాంగ్రెస్ పార్టీలో తనకు జరిగిన అన్యాయం గురించి ప్రజలకు వివరించి, పార్టీ మార్పుపై ప్రజాభిప్రాయం సేకరించనున్నారు. కాగా, మంత్రులు చెప్పినా, హైకమాండ్ వద్దన్నా జీవన్ రెడ్డి రాజీనామాకే సిద్ధపడ్డారు. నిన్న రాష్ట్ర మం తులు జీవన్ రెడ్డిని కలిసి బుజ్జగించే ప్రయత్నం చేశారు. కానీ, ఆయన తన మనసులోని మాటను వారికి స్పష్టంగా తెలియజేశారు. సారీ.. శ్రీధర్. ఆత్మాభిమానం చంపుకొని, గౌరవాన్ని వదులుకొని కాంగ్రెస్‌లో కొనసాగలేను.మీకో దండం. మీ పార్టీకో దండం. ఇంతదూరం వచ్చి నన్ను కలిసినందుకు ధన్యవాదాలు.

## యాదాద్రి జిల్లాలో అప్పుల బాధతో పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య



యాదాద్రి భువనగిరి:యాదాద్రి భువనగిరి జిల్లాలో అప్పుల బాధతో రైతు బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఆత్మ కూరు(ఎం) మండలంలోని రాయిపల్లి గ్రా మానికి చెందిన రైతు నాతి మల్లయ్య గౌడ్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకు న్నాడు.కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. రాయిపల్లి గ్రామానికి చెందిన నాతి మల్లయ్య గౌడ్ తనకున్న నాలుగు ఎకరాలతో పాటు మరో రెండు ఎకరాల కౌలుకు తీసుకుని మొత్తం ఆరు ఎకరాల్లో వరి సాగు చేశాడు. అయితే పంట పెట్టుబడి కోసం దొరికిన చోటల్లా అప్పులు చేశాడు. తీరా పంట చేతికొ చ్చే సమయంలో సాగునీరందక పంట పూర్తిగా ఎండిపోయింది. దీంతో మల్లయ్య తీవ్రంగా నష్టపో యాడు. పైగా కూతురు పెళ్లి కోసం తీసుకున్న అప్పులు కూడా భారమ య్యాయి. మొత్తం 20 లక్షల అప్పు ఎలా తీర్చాలా అని తీవ్ర మనోవేదనకు గుర య్యాడు.ఈ క్రమంలోనే అప్పులు తీర్చలేక తీవ్ర నిరాశలో మల్లయ్య పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు తెలిపారు.

## తెలంగాణ బిల్డింగ్ రూల్స్‌లో కీలక సవరణలు చేసిన కాంగ్రెస్ సర్కార్



హైదరాబాద్ :తెలంగాణ బిల్డింగ్ రూల్స్ 2012కి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక సవరణలు చేసింది. టీడీఆర్ వినియోగంపై కొత్త మార్గద ర్శకాలను ఇస్తూ జీవో జారీ చేసింది. దీని ప్రకారం 21 మీటర్లకు పైగా ఎత్తు ఉన్న భవ నాలను హై రైజ్‌గా గుర్తించనున్నారు. 750-2000 చదరపు మీటర్ల ప్లాట్లలో 18-21 మీటర్ల భవనాలకు టీడీఆర్ తప్పనిసరి చేసింది .అలాగే నాన్ హై రైజ్ బిల్డింగ్స్‌కు సెట్‌బ్యాక్‌ను రాష్ట్ర ప్రభుత్వం సడలించింది. హై రైజ్ భవ నాల్లో 10 శాతం వరకు సెట్‌బ్యాక్ రిలాక్సే షన్‌కు అనుమతినిచ్చింది. 2000చ.మీ.కు పైగా ప్లాట్లలో అదనపు అంతస్తులకు అవకాశ మిచ్చింది. 40 ఫీట్ల రోడ్డు దగ్గర 3 అదనపు అంతస్తులకు అనుమతినిచ్చింది. 60 ఫీట్ల రోడ్డు దగ్గర 4 అదనపు అంతస్తులకు అను మతిని ఇచ్చింది. 80 ఫీట్ల రోడ్డు దగ్గర ఐదు అదనపు అంతస్తులకు అనుమతి కల్పించింది. 10 అంతస్తులకు పైగా భవనాల్లో టీడీఆర్ విని యోగం తప్పనిసరి చేసింది. 20 అంత స్తులకు పైగా భవనాలకు 5 శాతం టీడీఆర్ లోడింగ్, బిల్డింగ్ అనుమతి సమయంలో 50 శాతం టీడీఆర్ సమర్పించాలని మార్గదర్శకాల్లో తెలి పింది. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్‌కు ముందు మిగతా 50 శాతం టీడీఆర్ సమర్పించాలని పేర్కొంది.

## ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలి.. సుంకె రవిశంకర్ డిమాండ్



హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడో బడ్జెట్‌లో ప్రజలకు గుండు సున్నా పెట్టారని బీఆర్ఎస్ నేత సుంకె రవిశంకర్ విమర్శి ంచారు. వ్యవసాయ రంగానికి తక్కువ నిధులు కేటాయించారని అన్నారు. రైతుభ రోసా, ఉపాధి హామీకి సరిపడా నిధులు కేటా యించలేదని తెలి పారు.అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి.. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా ఇప్పటికీ హామీలను అమలు చేయలేదని మండిపడ్డారు. ఆరు గ్యార ంటీలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల సొమ్మును ఢిల్లీకి తీసుకెళ్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డిపై ఆగ్ర హ ం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## రాహుల్‌గాంధీ ఒక పొలిటికల్ టూరిస్ట్.. రాష్ట్ర బడ్జెట్‌పై క్రిశాంక్ ఫైర్





హైదరాబాద్ :కాంగ్రెస్ సర్కార్ ప్రతి బడ్జెట్ మోసపూ రితమేనని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ విమర్శించారు. తెలంగాణ ప్రజల సమస్యలపై ప్రభుత్వానికి ఏ మాత్రం పట్టింపు లేదని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. అం బేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారని.. రేవంత్ దిష్టిబొమ్మ కూడా దహనం చేశారని తెలిపారు.రాహుల్ గాంధీ ఒక పొలిటికల్ టూరిస్టు అని మన్నె క్రిశాంక్ విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ అగ్రనేతలు ఊద రగొట్టారని గుర్తుచేశారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క డిక్లరేషన్‌ను అమలు చేయలేదని మండిపడ్డారు. అధికారం కోసం మోసపూరిత హామీలు ఇచ్చిందని తెలిపారు.

## బడ్జెట్‌లో బీసీలకు తీరని అన్యాయం : బీఆర్ఎస్ బీసీ నాయకుల ఆగ్రహం



వేల్పూర్ : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ బీసీ లకు తీవ్ర అన్యాయం జరిగిందని బీఆర్ఎస్ చెందిన బీసీ ఆనాయకులు మండిపడ్డారు. నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి నివాసంలో ఆదివారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో నాయకులు రాజపూర్ణనందం, మొండి అశోక్,శివసారి నర్సయ్య తదితరులు మాట్లాడారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించి కాంగ్రెస్ పార్టీ మరోసారి బీసీలను మోసం చేసిందని విమర్శించారు. అధికారంలోకి రావడానికి బీసీలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుందని ఆరోపించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటివరకు ఆ అంశాన్ని తేల్చకుండా కాలయాపన చేస్తోందని దుయ్యబట్టారు. స్థానిక సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగాలు, కాంట్రాక్టుల్లో రిజర్వేషన్ల విషయాన్ని గవర్నర్ ప్రసంగంలో గానీ, బడ్జెట్‌లో గానీ ప్రస్తావించక పోవడం బీసీల పట్ల ఉన్న నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపుతోందన్నారు. ముదిరాజ్, గంగపుత్ర, గొల్ల కురుమ, గౌడ, మున్నూరు కాపు, పద్మశాలి, విశ్వకర్మ, రజక వంటి కులాలకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని అన్నారు.బీసీ సబ్ ప్లాన్‌కు చట్టబద్ధ హోదా ఇవ్వాలని ప్రకటించిన ప్రభుత్వం ఆ అంశాన్ని పూర్తిగా పక్కన పెట్టిందని విమర్శించారు. ప్రతి జిల్లాలో బీసీ ఐక్యత భవనాలు, కొత్త డిగ్రీ కాలేజీలు, గురుకులాలు ఏర్పాటు చేస్తామని చెప్పిన హామీలు కూడా గాలిలో కలిశాయని ఆరోపించారు.కామారెడ్డి డిక్లరేషన్‌కు పాతర వేసిన కాంగ్రెస్ పార్టీకి బీసీ సమాజం తగిన సమయంలో బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు.ఈ సమావేశంలో బట్టపూర్ ప్రవీణ్ యాదవ్, రేగుంట దేవేందర్,చౌట్పల్లి రవి,ఆర్మూర్ మహేష్, రాజా పూర్ణనందం,రేగుల్ల రాములు, దొంకంటి నర్సయ్య, కొత్తపల్లి అశోక్, ప్రవీణ్ యాదవ్ ,రామ్ రాజ్ గౌడ్, పాపాయి పవన్, మొండి అశోక్,కొల్లే నర్సయ్య,బింగి బాల చందర్శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బాసర ఆర్జీయూకేటీ విద్యార్థులకు సెలవులు




నిర్మల్ : జిల్లాలోని బాసరలో ఉన్న ఆర్జీయూకేటీ -బాసర పీయూసీ విద్యార్థులకు ఆర్జీయూకేటీ అకడమిక్ విభాగం సెలవులను ప్రకటించింది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.యూనివర్సిటీలో చదువుతున్న పీయూసీ-1 , ఇ-1 ,ఇ-2 విద్యార్థులకు ఈ నెల 23 నుంచి సెలవులు ప్రకటిస్తున్నట్లు అకడమిక్ అండ్ ప్లానింగ్ అసోసియేట్ డీన్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల విద్యా క్యాలెండర్‌కు ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకుం టున్నామని వెల్లడించారు.తరగతులు తిరిగి ఎప్పుడు ప్రారంభమవుతాయనే విషయాన్ని త్వరలోనే అధికారికంగా వివరించారు.

## పిల్లి కోసం ఆత్మహత్య చేసుకున్న డాక్టర్..



సికింద్రాబాద్:ఎంతో ఉజ్వలమైన భవిష్యత్తు ఉన్న ఒక యంగ్ డాక్టర్.. వృత్తి జీవితంలో అడుగుపెట్టక ముందే అనంత లోకాలకు వెళ్లిపోయింది. అందరి ప్రాణాలు కాపాడాల్సిన డాక్టర్, తన ప్రాణాన్ని తానే తీసుకోవడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. సికింద్రాబాద్‌లోని అల్వాల్ ప్రాం తంలో జరిగిన ఈ ఘటన, యువతలో పెరు గుతున్న మానసిక ఒత్తిడికి అద్దం పడుతోంది. 23 ఏళ్ల యువ వైద్యురాలు టి. ప్రిన్సీ అలియాస్ శ్రేష్ఠ ఆత్మహత్య వెనుక ఒక ఉన్న కారణాలు విస్మయానికి గురి చేస్తున్నాయి.శ్రేష్ఠ తన తల్లి, అమ్మమ్మతో కలిసి అల్వాల్‌లో నివసి స్తున్నారు. కొన్ని వారాల క్రితం ఆమె ఒక పిల్లిని ముచ్చటపడి ఇంటికి తెచ్చుకున్నారు. అయితే, ఆ పిల్లి వచ్చినప్పటి నుంచి శ్రేష్ఠకు తరచుగా జలుబు, దగ్గు రావడం మొదలైంది. "పిల్లి వల్లే నీకు అనారోగ్యం కలుగుతోంది, దానిని ఇంట్లో ఉంచవద్దు" అంటూ తల్లి, అమ్మమ్మ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇదే విషయంపై గత కొన్ని రోజులుగా ఇంట్లో తరచుగా వాగ్వా దాలు జరుగుతున్నాయని, శుక్రవారం ఈ గొడవ మరింత తీవ్రమైందని పోలీసులు వెల్లడించారు.శుక్రవారం సాయంత్రం తల్లి, అమ్మ మ్మ బయటకు వెళ్లిన సమయంలో శ్రేష్ఠ ఇంట్లో ఒంటరిగా ఉన్నారు. వారు తిరిగి వచ్చి చూసేసరికి తన గదిలో శ్రేష్ఠ నిర్జీవంగా కనిపించారు. కళ్ల ముందే కూతురు విగతజీవిగా పడి ఉండటం చూసి ఆ తల్లి తల్లడి ల్లిపోయింది. సమాచారం అందుకున్న అల్వాల్ సబ్-ఇన్‌స్పెక్టర్ దేవేంద్ర బృందం ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.శ్రేష్ఠ ఇటీవల తన వైద్య విద్యను పూర్తి చేసి, పీజీ ప్రవేశ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. మెడికల్ లైసెన్స్ కోసం కూడా దరఖాస్తు చేసుకున్న ఆమె, కెరీర్ పరంగా ఎంతో కీలకమైన దశలో ఉన్నారు. పిల్లి గొడవ కేవలం ఒక నెపం మాత్రమేనా? లేక పరీక్షల ఒత్తిడి లేదా ఇతర మానసిక కారణాలు ఏమైనా ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఘటనా స్థలంలో ఎటువంటి ఆత్మహత్య లేఖ లభించకపోవడంతో, తల్లి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద చేశారు.

## అబద్ధాలు, మోసాల పునాదులపై రేవంత్ రాజకీయాలు.. దాసోజు శ్రవణ్ మండిపాటు



హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మండిపడ్డారు. అబద్ధాలు, మోసాల పునాదుల మీద రేవంత్ రెడ్డి రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ వేదికగా రేవంత్ రెడ్డి పచ్చి అబద్ధాలు చెబుతున్నారని మండి పడ్డారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో దాసోజు శ్రవణ్ మీడియాతో మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్ సర్కార్ మళ్లీ మోసం చేసిందని విమర్శించారు. కేసీఆర్ రూ. 8లక్షల కోట్ల అప్పు చేశారని దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. సీఎం కాకముందు నుంచే దుష్ప్రచారం చేస్తూ తన నైజాన్ని రేవంత్ రెడ్డి బయట పెట్టారని అన్నారు. రూ.3.47 లక్షల కోట్ల అప్పు తెచ్చానని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని ప్రస్తావించారు. రూ.3.30 లక్షల కోట్లు అప్పు కట్టానని రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్పారని అన్నారు. ప్రభుత్వం కట్టిన అప్పు లక్షా 67 వేల కోట్ల అప్పు మాత్రమే నని స్పష్టం చేశారు.
కేసీఆ ర్‌ను బద్నాం చేసేందుకు అసెంబ్లీ వేదికగా రేవంత్ రెడ్డి అబద్ధాలు ఆడుతున్నారని దాసోజు శ్రవణ్ విమర్శించారు. గవర్నర్ ప్రసంగం అబద్ధం అని నేను మండలిలో మాట్లాడితే అభ్యంతరం తెలిపారని అన్నారు. అసెంబ్లీలో సీఎం అబద్దాలు మాట్లాడితే ఏం చేయాలో ప్రజలే నిర్ణయించాలని అన్నారు. బడ్జెట్‌తో చీట్ చేసే సీఎం ఎక్కడైనా ఉంటారా అని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలపై కేటీఆర్ ప్రైవేటు మెంబర్ బిల్లును ప్రవేశ పెట్టనున్నారని తెలిపారు. ఈ బిల్లుకు సభ్యులు మద్దతు ఇవ్వాలని కోరారు.బడ్జెట్‌లో 2026-27లో విద్యా శాఖకు నిధుల కేటాయింపులు తగ్గాయని దాసోజు శ్రవణ్ తెలిపారు. కేవలం 8 శాతం మాత్రమే నిధులు కేటాయించారని తెలిపారు. దీనిపై విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళితో పాటు సభ్యులు స్పందించాలని కోరారు. విద్యా శాఖను సీఎం భ్రష్టు పట్టిస్తున్నారని మండిపడ్డారు.

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# ఎళ్లిపై ఏపీ యువత అనాసక్తి .. గణాంకాలు ఏం చెప్తున్నాయంటే



అమరావతి:ఒకప్పుడు పెళ్లి అంటే యువత కలలు కనేవాళ్ళు. తనకు ఎటువంటి భార్య వస్తుంది ఎటువంటి భర్త వస్తాడు తమ జీవితం ఎలా ఉంటుంది అని గంపెడు ఆశలతో ఎదురు చూసేవారు. పెళ్లి అన్న పేరెత్తితే సిగ్గుల మొల కలు అయ్యే వాళ్ళు. అలాంటిదిప్పుడు పెళ్లి పేరు ఎత్తితే... అవసరమా పెళ్లి మాకెందుకు ఈ గోల బ్రతకడమే కష్టంగా ఉంటే పెళ్లి చేసుకుని ఏం చేయమంటారు ఇటువంటి నిరాశజనితమైన సమాధానాలు యువత నుంచి వస్తున్నాయి.యువతలో పెళ్లిపై అనాసక్తిఇది కేవలం ఏ ఒక్క ఇంట్లోనో ఉన్న పిల్లలకు పరిమితం కాలేదు. తెలుగు రాష్ట్రాలలో ఇటువంటి సమాధానం చెబుతున్న యువత సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. పెళ్లి పట్ల అనాసక్తతని వ్యక్తపరుస్తుంది యు వత. ప్రస్తుతం ప్రపంచంలో చదువు, కెరీర్ అన్నింట్లో వచ్చిన మార్పులు, యువతపైన పెరిగిపోయిన విపరీతమైన ఒత్తిడి, యువత పెళ్లి పట్ల అనాసక్తి చూపడానికి ప్రధానమైన కారణంగా చెప్పవచ్చు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంతానం విషయంలో గణాంకాలను చూస్తే రాష్ట్రంలో ఒక్క బిడ్డ మాత్రమే ఉన్న దంపతులు 47. 92 శాతం వరకు ఉన్నారు. ఇద్దరు పిల్లలు ఉన్నవారు 44.16%, ముగ్గురు సంతానం ఉన్నవారు 7.18 శాతం ఉన్నారు. ఇక నలుగురు సంతానం ఉన్నవారు 0.67%, ఐదుగురు సంతానం ఉన్నవారు 0.07 శాతం, ఆరుగురు సంతానం అంతకంటే ఎక్కువ ఉన్నవారు 0.01 శాతం వరకు ఉన్నారు. పిల్లలను కనే విషయంలోనూ మారుతున్న యువత ఆలోచనా తీరుఈ గణాంకాలు పిల్లలను కనే విషయంలో యువత ఆలోచన ధోరణి మారుతున్న తీరును స్పష్టంగా చూపిస్తున్నాయి.ఈ గణాంకాలు పిల్లలను కనే విషయంలో యువత ఆలోచనాధోరణి మారుతున్న తీరును స్పష్టంగా చూపిస్తున్నాయి. చిన్న కుటుంబాల వైపు నేటి యువత మొగ్గు చూపుతోంది. ఇక ఈ మధ్య ఎక్కువైపోయారు.

# ఏపీలో ఘోర రోడ్డు ప్రమాదం.. రెండు కార్లు ఢీ ముగ్గురు మృతి




అమరావతి : ఏపీలోని తూర్పు గోదావరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రెండు కార్లు ఢీ కొనడంతో ముగ్గురు దుర్మరణం చెందారు. నలుగురు గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన దేవరపల్లి మండలం యర్నగూడెం వద్ద గల జాతీయ రహదారిపై జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. రాజమహేంద్రం వైపు నుంఇ విజయవాడ వెళ్తున్న కారు ఎదురుగా వస్తున్న మరో కారును ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. గమనించిన స్థానికులు పోలీసులకు సమారమిచ్చి క్షతగాత్రులను గోపాలపురం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఏపీలోని ఈ జిల్లాల్లో వర్షాలు పడే ఛాన్స్



అమరావతి:నడివేసవిలో ఏపీని వర్షాలు పలకరిస్తోన్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు దంచికొడుతున్నాయి. నిన్నటి వరకు ఉత్తరాంధ్ర మొదలుకుని రాయలసీమ వరకూ పలు చోట్ల చెప్పుకోదగ్గ స్థాయిలో వర్షపాతం నమోదైంది. ఎండ వేడి నుంచి కొంత ఉపశమనాన్ని కలిగించినప్పటికీ– రైతు లకు అపార నష్టాన్ని మిగిల్చాయి. మామిడి పంట చేతికటి అందుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో వర్షాలు కొంతమేర దెబ్బకొట్టాయి.

ఉత్తరాంధ్ర తీరప్రాంతం, పశ్చిమ–మధ్య బంగాళాఖాతంపై ఈ ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఇది మరింత విస్తరించింది. దీని ప్రభావంతో నేడు ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకూ అక్కడక్కడ తేలికపాటి జల్లులు పడొచ్చని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షం పడొచ్చు.ఇదే పరిస్థితి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో కూడా కనిపించే అవకాశం ఉంది. ఆయా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి జల్లుల నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ పేర్కొంది. అనంతపురం, వెల్లడించింది.

# జనసేన ఎమ్మెల్యే బాలరాజుకు సైబర్ నేరగాళ్ల టోకరా.. బ్యాంకు ఖాతా నుంచి భారీగా నగదు లూటీ



ఏలూరు జిల్లా:సైబర్ నేరగాళ్లు సామాన్యులతోపాటు వ్యాపా రులు, ఉన్నతాధికారులు, ప్రజాప్ర తినిధులను కూడా లక్ష్యంగా చేసుకుంటున్నారు. తాజాగా ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే, జనసేన నేత చిర్రి బాలరాజుకు టోకరా ఇచ్చారు. ఆయన బ్యాంకు ఖాతా నుంచి భారీ మొత్తంలో నగదును కాజేశారు. ఈ ఘటనపై ఆయన పోలీసులకు ఫిర్యాదు చేయగా అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఎమ్మెల్యే బాలరాజు మొబైల్‌కు ఆర్టీఏ చలానా చెల్లించాలంటూ ఓ మేసేజ్ రావడంతో అందులో ఉన్న లింక్‌ను ఆయన నిజమైనదని భావించి క్లిక్ చేశారు. ఆ లింక్ ద్వారా ఆయన ఫోన్‌లో ఓ మాల్వేర్ యాప్ ఇన్‌స్టాల్ అయింది. అది క్లిక్ చేసిన కొద్దిసేపటికే జంగారెడ్డిగూడెంలోని ఇండస్ ఇండ్ బ్యాంకులో ఉన్న ఆయన ఖాతా నుంచి సుమారు రూ.12 లక్షలు విత్‌డ్రా అయ్యాయి. ఖాతా నుంచి నగదు డ్రా అయినట్లు మెసేజ్ రావడంతో షాక్‌కు గురైన ఎమ్మెల్యే బాలరాజు వెంటనే అప్రమత్తమయ్యారు. ఆయన జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్‌లో ఈ ఘటనపై ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు, సైబర్ నేరగాళ్ల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఐపీ అడ్రస్ ట్రాకింగ్ వంటి సాంకేతిక పద్ధతుల ద్వారా నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోంది: ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



తిరుపతి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో చిత్తూరు పార్లమెంట్ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు తెలిపారు. జిల్లాలో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు. పాకాల–-కాట్పాడి రైల్వే లైన్ పనులను ప్రారంభిస్తున్నామని, ఇది రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరుస్తుందని చెప్పారు. అలాగే కేంద్రీయ విద్యాలయాలను జిల్లాలోకి తీసుకు రావడంలో కీలక ముందడుగు వేసినట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా మంజూరైన 14 కేంద్రీయ విద్యాలయాల్లో రెండు చిత్తూరు జిల్లాలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గ్రామీణాభివృద్ధి విషయంలో కూడా పలు చర్యలు చేపట్టినట్లు ఎంపీ పేర్కొన్నారు. 149 గ్రామాల్లో గ్రామ సడక్ యోజన కింద రోడ్ల నిర్మాణం పూర్తి చేసినట్లు చెప్పారు. వ్యవసాయానికి అవసరమైన నీటి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, హంద్రీ–నీవా ప్రాజెక్ట్ పనులను వేగంగా
కొనసాగిస్తున్నామని తెలిపారు.

# గరికపాటి వివాదం: పద్మశ్రీతో గౌరవిస్తే, దానికి సార్థకత తెచ్చేలా సలహాలు ఇవ్వాలి కానీ అవమానిస్తారా



హైదరాబాద్ :ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడం పైన ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు చేస్తున్న వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర దుమారంగా మారాయి. ఆయన వ్యాఖ్యల వెనుక ఉద్దేశాన్ని చూడాలని కొందరు చెబుతుంటే, మరికొందరు ఆయన అత్యంత అభ్యంతరకరమైన భాషను ఉపయోగించారని మండిపడుతున్నారు. గరికపాటి స్థాయికి అవి తగిన మాటలు కావని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గరికపాటి విజ్ఞత అది: ఏపీ స్టేట్ ఫుడ్ కమిషన్ చైర్మన్‌తాజాగా ఈ అంశం పైన ఏపీ స్టేట్ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్ రెడ్డి స్పందించారు. విద్యార్థులకు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అందించడం అనేది రాజకీయ నిర్ణయం కాదని, న్యాయస్థానాల ఆదేశాల మేరకు పేద విద్యార్థులకు ఇది ఒక హక్కుగా మారిందని ఆయన స్పష్టం చేశారు. గరికపాటికి ఈ పథకం వివరాలు పూర్తిగా తెలిసి ఉండకపోవచ్చు అని, ఆయన చేసిన వ్యాఖ్యలను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని పేర్కొన్నారు.మధ్యాహ్న భోజన పథకం పిల్లల జన్మహక్కుమధ్యాహ్న భోజనం పిల్లల జన్మహక్కు అని విలాసం కాదని విజయ్ ప్రతాప్ రెడ్డి తేల్చి చెప్పారు. గతంలో సుప్రీంకోర్టు కూడా ఈ విషయాన్ని స్పష్టం చేసిందన్నారు. ప్రతి పౌరుడికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కు ఉందని, జీవించే హక్కు అంటే కేవలం బతకడమే కాదని గౌరవప్రదంగా ఆరోగ్యకరమైన పోషకాహారం తీసుకుని బ్రతకడం అని ఆయన గుర్తు చేశారు.

కడుపు ఖాళీగా ఉంటే పిల్లలు చదువులపై శ్రద్ధ పెట్టలేరుఇది అందరి హక్కు అని ఆయన పేర్కొన్నారు. కడుపు ఖాళీగా ఉంటే పిల్లలు చదువు పైన శ్రద్ధ పెట్టలేరని, మధ్యాహ్న భోజనం లేకుండా విద్యాహక్కు చట్టం లక్ష్యం నెరవేరదని ఆయన వెల్లడించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్నాయని తెలిపిన ఆయన ఈ పథకం అమలయ్యే వ్యయంలో 60 శాతం కేంద్రానిది, 40 శాతం రాష్ట్రానిది అని పేర్కొన్నారు.

పేదరికంలో ఉన్న వారి కోసం ఈ పథకంనేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ అమలు కోసం ఒక కమిషన్ ను నియమించినట్టుగా చెప్పిన ఆయన మధ్యాహ్న భోజనం సక్రమంగా అమలు చేయడం కోసం అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ఎదిగే పిల్లల కోసం, పేదరికంలో ఉన్న వారి కోసం ఈ పథకం ద్వారా వారంలో ఐదు రోజులు ఐదు గుడ్లు ఇస్తున్నారని, దీనిని కూడా విమర్శించడం తమను చాలా బాధిస్తుందని ఆయన పేర్కొన్నారు.

ఆ వ్యాఖ్యలు బాధాకరం

ఎవరైనా విద్యార్థికి ఒక పూట బాయిల్డ్ ఎగ్ ఇవ్వలేదని, ఒకపూట భోజనం పెట్టలేదని పిటిషన్ దాఖలు చేస్తే 125% ఫైన్ వేస్తున్నామన్నారు. సుమోటోగా కేసులను సైతం నమోదు చేస్తున్నామని విజయ్ ప్రతాప్ రెడ్డి తెలిపారు. నిత్య పెళ్ళికొడుకు, శోభనం పెళ్ళికొడుకు, గాడిదగుడ్డు వంటి వ్యాఖ్యలు

# నెల్లూరుకి మరో భారీ పరిశ్రమ: ఎంపీ వేమిరెడ్డి




నెల్లూరు, మార్చి22 : త్వరలోనే నెల్లూరుకి భారీ పరిశ్రమ రాబోతోందని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ పరిశ్రమ ద్వారా నెల్లూరు రూరల్‌లో ఉద్యోగ అవకాశాలు రానున్నాయని పేర్కొన్నారు. ఈరోజు(ఆదివారం) నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల్లో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. నెల్లూరులో చాలా అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను పూర్తి చేయడంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి స్టైలే వేరని ప్రశంసించారు. ఈరోజు పడారుపల్లిలో అభివృద్ధి పనుల్లో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. పడారుపల్లిలో జరిగిన ఈ అభివృద్ధి కార్యక్రమానికి వేలాది మంది ప్రజలు హాజరయ్యారు. ఈ ప్రాంతంలో తిరునాళ్ల వాతావరణాన్ని తలపించేలా టీడీపీ నేత గిరిధర్ రెడ్డి ఏర్పాట్లు చేశారు.

కూటమి ప్రభుత్వంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పనుల జాతర ప్రారంభమైందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.613 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేశామని వెల్లడించారు. చాలావరకు ఈ పనులు పూర్తి అయ్యాయని తెలిపారు.

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రూ.27కోట్లతో 240 అభివృద్ధి పనులు పూర్తి చేశామని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల జాతర ఇంకా కొనసాగుతోందని, ఈ పనులను టీడీపీ నేత గిరిధర్ రెడ్డి దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారని చెప్పుకొచ్చారు. అభివృద్ధి పనుల విషయంలో గిరిధర్ రెడ్డి కృషి చాలా ఉందని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అన్ని ప్రాంతాల్లోనూ ఒకేసారి ప్రజలతో ప్రారంభోత్సవాలు చేస్తున్నామని తెలిపారు.

కూటమి ప్రభుత్వంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల ప్రాధాన్యం పెరిగిందని వివరించారు. ఈ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఇంటర్మీడియట్ జవాబు పత్రాల మూల్యాంకనం షురూ



అమరావతి, మార్చి 22: ఇంటర్మీడియట్ పరీక్షలు కొనసాగుతున్నాయి. మార్చి 25వ తేదీతో ఇవి ముగియనున్నాయి. ఈ ఇంటర్మీడియట్ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం మార్చి 23వ తేదీ సోమవారం నుంచి ప్రారంభించనున్నారు. అందుకోసం ప్రభుత్వం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ పరీక్షల ఫలితాలను ఏప్రిల్ రెండో వారంలో వెలువరించేందుకు కసరత్తు చేస్తున్నట్లు ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యదర్శి రంజిత్ బాషా వెల్లడించారు.

ఇప్పటికే ఇంటర్మీడియట్ ప్రధాన పరీక్షలన్నీ మార్చి 18వ తేదీతోనే ముగిశాయని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో మార్చి 23 నుంచి జవాబు పత్రాల మూల్యాంకనం చేపట్టనున్నట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 25 జిల్లా కేంద్రాల్లో ఈ మూల్యాంకనం కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో లెక్చరర్‌కు ఉదయం 15, మధ్యాహ్నం 15 జవాబు పత్రాలను మూల్యాంకనానికి ఇస్తారు.ఈ మూల్యాంకనం చేసే జూనియర్ లెక్చరర్లకు విద్యా శాఖ ఇప్పటికే మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ మూల్యాంకనం చేసేటప్పుడు చేతిరాత బాగాలేదనే కారణంతో విద్యార్థుల మార్కులు తగ్గించొద్దని జారీ చేసిన మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది. విద్యార్థుల రాసిన సమాధానాల ఆధారంగానే మూల్యాంకనం చేయాలని సూచించింది. జవాబు పత్రంలోని సమాధానాలు పూర్తిగా చదవకుండా మార్కులు ఇవ్వవద్దంది.

మూల్యాంకనం పూర్తయిన తిరిగి పరిశీలించి.. మార్కులు స్పష్టంగా వేయాలని సూచించింది. ఈ మూల్యాంకనంలో పొరపాట్లు చేసే భారీగా జరిమానాలు ఉంటాయని హెచ్చరించింది. పేపరు మూల్యాంకనం చేసిన వారు పొరపాట్లు చేస్తే.. రూ. 3 వేలు నుంచి రూ.7,500 వరకూ, పరిశీలించిన వారికి రూ. 2 వేలు నుంచి రూ. 3,750 వరకు జరిమానాలు విధిస్తామని తెలిపింది. మార్కుల్లో భారీ వ్యత్యాసం వస్తే మూల్యాంకనం నుంచి డీబార్ చేస్తామని ఇంటర్మీడియట్ బోర్డు ఉన్నతాధికారులు హెచ్చరించారు.

# రాజమండ్రి కల్తీ పాల ఘటనలో పెరిగిన మృతుల సంఖ్య



రాజమండ్రి, మార్చి 22: రాజమండ్రి కల్తీ పాల ఘటనలో మరణించిన వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారు. స్థానిక రాజేంద్రనగర్ ప్రాంతానికి చెందిన పిచ్చుక నాగేశ్వరరావు (72) శనివారం అర్ధరాత్రి మరణించారు. దీంతో కల్తీ పాల ఘటనతో మరణించిన వారి సంఖ్య 16కు చేరింది. కల్తీ పాలు తాగి తీవ్ర అస్వస్థతకు గురైన నాగేశ్వరరావు కిడ్నీలు రెండు పాడయ్యాయి. వెంటిలేటర్ మీద చికిత్స పొందుతూ అతడు మరణించారు. ఈ ఘటనలో ఇద్దరు చిన్నారులు సహా మరొక వ్యక్తి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ ఏడాది ఫిబ్రవరి 16వ తేదీన రాజమండ్రిలో కల్తీ పాలు ఘటన చోటు చేసుకుంది. పాలలో ఇథిలీన్ గ్లైకాల్ అనే అత్యంత విషపూరిత రసాయనం కలిసినట్లు అధికారులు నిర్ధారించారు. పాలను నిల్వ చేసే ఫ్రిజర్‌లో ఈ ఇథిలీన్ గ్లైకాల్ లీక్ అయ్యి.. పాల క్యాన్లలో కలవడం వల్లే ఈ ఘోరం జరిగిందని పోలీసుల దర్యాప్తులో బహిర్గతమైంది. ఈ పాలు తాగిన వారిలో వృద్ధులు, చిన్నారులు అధికంగా ఉన్నారు. ఈ కల్తీ పాల ఘటనలో 64 ఏళ్ల కొండబాబు మాత్రమే కోలుకున్నారు.

# జేడీయూకు గుడ్‌బై.. ఆర్ఎల్డీలో చేరిన కేసీ త్యాగి



న్యూఢిల్లీ: జేడీయూ రాజీనామా చేయడం ద్వారా సంచలనం సృష్టించిన ఆ పార్టీ అగ్రనేత కేసీ త్యాగి రాష్ట్రీయ లోక్‌దళ్ ఆదివారంనాడు చేరారు. ఆర్ఎల్‌డీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి జయంత్ చౌదరి సమక్షంలో ఆయన ఆర్ఎల్‌డీలో చేరారు. ఈనెల 17న జేడీయూకు కేసీ త్యాగి రాజీనామా చేశారు. త్వరలోనే తన భవిష్యత్ కార్యక్రమానికి నిర్ణయించుకుంటానని చెప్పారు. తాజాగా ఆర్ఎల్‌డీలో చేరినట్టు ప్రకటించారు.సమతా పార్టీ, జనతాదళ్ విలీనంతో 2003లో అక్టోబర్‌లో జేడీయూ ఏర్పాటైనప్పటి నుంచి ఆ పార్టీలో త్యాగి పనిచేస్తున్నారు. పార్టీ ప్రతినిధి, రాజకీయ సలహాదారు సహా పార్టీలో పలు పదవులు నిర్వహించారు. ఘజియాబాద్‌కు చెదిన కిషన్ చాంద్ త్యాగి 1970 నుంచి రాజకీయాల్లో చురుకుగా ఉన్నారు. 1989లో ఉత్తరప్రదేశ్‌లోని హపూర్ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఎంపికయ్యారు. అప్పట్నించి వివిధ పార్టీల్లో కీలకమైన సంస్థాగత పదవులు నిర్వహించారు. సమాజ్‌వాది జాతీయ ప్రధాన కార్యదర్శిగా, ఆ తర్వాత జేడీయూ జాతీయ ప్రతినిధిగా పనిచేశారు. 2013లో రాజ్యసభకు ఎన్నికయ్యారు. మూడు వేర్వేరు సందర్భాల్లో జేడీయూ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2024లో వ్యక్తిగత కారణాలతో పార్టీ జాతీయ చీఫ్ స్పోక్స్‌పర్సన్ పదవి నుంచి వైదొలిగారు.

జేడీయూతో చిరకాల సంబంధాలు కొనసాగించినప్పటికీ ఇటీవల ఆయన పార్టీకి రాజీనామా చేశారు. అయితే తన రాజీనామాకు కారణాలను ఆయన స్పష్టం చేయలేదు. ఆయన చర్యపై రాజకీయ ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి.

# మందు బాబులకు బిగ్ షాక్.. 2 రోజులు వైన్స్ బంద్..



కేరళ :కేరళలో త్వరలో ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో భాగంగా కేరళలోని 140 అసెంబ్లీ స్థానాలకు గాను ఏప్రిల్ 9న ఒకే దశలో ఎన్నికలు నిర్వహిం చనున్నారు. అలాగే మే 4 న ఫలితాలు వెల్లడి కానున్నాయి. ముఖ్యమంత్రి పినరయి విజయన్ నేతృత్వంలోని వాణఖీ ప్రబ ుత్వం వరుసగా మూడోసారి విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టాలని ఉవ్విళ్లూరు తోంది.ఇక కేరళలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా డ్రై డే ను ప్రకటించింది రాష్ట్ర ప్రభుత్వం. ఎన్ని కలకు 48 గంటల ముందు అంటే ఏప్రిల్ 7 నుంచి రెండు రోజులపాటు కేరళలో 'డ్రై' డే ను నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రకటన చేసింది. దాంతో డ్రై డే లో భాగంగా ఏప్రిల్ 7 నుంచి 2 రోజులపాటు రాష్ట్రంలో మద్యం దుకాణాలను మూసివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ నిషేధం ఏప్రిల్ 7 న రాత్రి 7 గంటల నుంచి ఏప్రిల్ 9 పోలింగ్ ముగిసేంతవరకూ కొనసాగుతుంది.అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో ప్రశాంతంగా ఓటింగ్ నిర్వహించ డంతో పాటుగా ఎలాంటి అవాంఛనీయ సం ఘటనలు జరగకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభు త్వం ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం అవుతోంది. అలాగే ఫలితాలు వెల్లడి రోజైన మే 4 న కూడా సెపరేట్ డ్రై డే ను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలో ఎన్నికలు సజావుగా సాగేందుకు ఈ నిర్ణయాలు తీసుకుంది పినరయి విజయన్ సర్కార్.ఇక కేరళలో ఎన్నికల చేరింది.

# రైల్వే బోగీనా.. లేక బార్ అండ్ రెస్టారెంట్ అనుకున్నారా..



న్యూఢిల్లీ: ఇండియన్ రైల్వేస్ కు గణనీయమైన చరిత్ర కలిగి ఉంది. భారత్ లో రైల్వే వ్యవస్థ అతిపెద్ద నెట్ వర్క్ ను కలిగిఉంది. నిత్యం వేలమంది ప్రయాణికులు రైలు ప్రయాణాలు చేస్తుంటారు. రైలులో ప్రయాణం సులభతరంతో పాటుగా తక్కువ ఖర్చుతో కూడుకున్నదిగా చెబుతారు. అందుకే చాలామంది మనదేశంలో రైలు ప్రయాణాలు చేసేందుకు ఆసక్తి చూపిస్తు ంటారు. బస్సుల్లో వెళ్లలేని అనేక సుదూర ప్రాం తాలకు రైలు సదుపాయం కలిగి ఉంది.అయితే నిత్యం వేల మంది ప్రయాణించే ఇండియన్ రైల్వేస్ లో ఇటీవలికాలంలో కొన్ని వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. రైలు బోగీలను తమ సొంతిళ్లుగా మార్చు కుంటున్న దృశ్యాలను మనం చూస్తున్నాం. ప్రయాణికుల భద్రతకు మారుపేరుగా నిలుస్తున్న రైల్వేలో వంట చేసుకోవడం, ఎలక్ట్రిక్ కెటిల్ ను వినియోగించడం, ఇతర రకరకాల వంటలను చేసుకుంటున్న వీడియోలు ఇటీవల వైరల్ అయ్యాయి. అలాగే రైలు బోగీలో ఏసీ ఫ్యాన్ ఏర్పాటు చేసుకుని నిద్రించడం, రైలులో రొమాన్స్ చేస్తున్న ప్రేమికుల వీడియోలు కనిపించాయి.అయితే ఇప్పుడు మరో వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. అందులో కొందరు యువకులు ఒకే చోట రౌండ్ గా కూర్చుని రైలు బోగీలోనే అందరూ చూస్తుండగానే మద్యం సేవిస్తున్నారు. కదిలే రైలులో యువకులు బహిరంగంగా మద్యం సేవించే వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.ఈ వీడియో చూసిన నెటిజన్లు అది రైల్వే బోగీనా? లేక బార్ అండ్ రెస్టారెంట్ అనుకున్నారా? అని కామెంట్స్ పెడుతున్నారు. అలాగే సివిక్ సెన్స్ అనేది మనకు అస్సలు అందని ద్రాక్షలా మారిపోయింది అంటూ నెటిజన్లు పలు విధాలుగా కామెంట్ చేస్తున్నారు. నిత్యం వేల మంది ప్రయాణించే రైలులో ఇలా ంటి పనులు చేయడంపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# కొత్త వైరస్ మరణ మృదంగం: 'షిగెల్లా' సోకి మూడేళ్ల చిన్నారి బలి..



న్యూఢిల్లీ:కంటికి కనిపించని ఒక మైక్రో బ్యాక్టీరియా ఇప్పుడు కేరళంను గజగజ వణికిస్తోంది. నిన్న మొన్నటి వరకు నిశ్శబ్దంగా ఉన్న 'షిగెల్లా' మహమ్మారి ఒక్కసారిగా పడగ విప్పింది. కోజికోడ్‌లో మూడున్నరేళ్ల పసిప్రాణాన్ని బలితీసుకోవడంతో స్థానికుల్లో ఒక్కసారిగా వణుకు మొదలైంది.ఆనక్కుజిక్కర, కుట్టిక్కత్తూరు ప్రాంతాల్లో ఈ వ్యాధి తీవ్రత ఆందోళనకరంగా మారుతోంది. మరణించిన చిన్నారి చదువు ున్న అంగన్‌వాడీలోనే మరో ముగ్గురు చిన్నారులకు, అలాగే పరిసర ప్రాంతాల్లో ఐదుగురికి ఈ వ్యాధి లక్షణాలు కనిపించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.ఇది ఒక సాధారణ విరేచనాల వ్యాధి అని అనుకుంటే పొరపాటే. ఇది నేరుగా మనిషి జీర్ణవ్యవస్థపై దాడి చేసే అత్యంత ప్రమాదకరమైన బ్యాక్టీరియా. ఇన్‌ఫెక్షన్ సోకగానే రక్తంతో కూడిన విరేచనాలు, తీవ్రమైన కడుపు నొప్పి, జ్వరం, వాం తులతో రోగిని నిలువునా నీరసింపజేస్తుంది. ముఖ్యంగా ఐదేళ్ల లోపు పిల్లలకు ఇది యమపాశంలా మారుతోంది. ఆఫ్రికా, దక్షిణాసియా దేశాల్లో పసిపిల్లల మరణాలకు ఈ షిగెల్లా ప్రధాన కారణమని అంతర్జాతీయ ఆరోగ్య సంస్థలు హెచ్చరిసు _న్నాయి.మీరు తాగే నీరు.. తినే ఆహారం సురక్షితమేనాకలుషితమైన నీరు, నిల్వ ఉన్న ఆహారం ద్వారా ఈ బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశిస్తుంది. ఇది ఒకరి నుంచి ఒకరికి అత్యంత వేగంగా వ్యాపిస్తుంది. రోగి విసర్జించిన మలంతో ఏమాత్రం సంబంధం ఉన్నా, లేదా చేతులు శుభ్రంగా కడుక్కోకుండా పిల్లలకు ఆహారం తినిపించినా ఈ మహమ్మారి మీ ఇంట్లోకి ప్రవేశిస్తుంది. డైపర్ మార్చిన తర్వాత చేతులు కడుక్కోకపోవడం, ఈత కొట్టే సమయంలో కలుషిత నీటిని మింగడం వంటి చిన్న చిన్న పొరపాట్లు ప్రాణాంతక ఇన్‌ఫెక్షన్‌కు దారితీస్తున్నాయి.సాధారణంగా ఈ వ్యాధి లక్షణాలు రెండు నుంచి ఏడు రోజుల పాటు ఉంటాయి. కొందరిలో లక్షణాలు బయటప దకపోయినా, వారు ఇతరులకు ఈ వ్యాధిని అంటించే 'క్యారియర్లు'గా మారుతుండటం మరింత ప్రమాదకరం. జ్వరం తగ్గకుండా, విరేచనాల్లో రక్తం పడుతుంటే అది షిగెల్లా ఇన్‌ఫెక్షన్‌గా అనుమానించాలి. నిర్లక్ష్యం చేస్తే డీహైడ్రేషన్ వల్ల అవకాశం ఉంది.


# మంగళూరు చేరిన భారీ ఎల్పీజీ షిప్ గ్యాస్ కష్టాలకు చెక్





ఇరాన్ :ఇరాన్ యుద్ధం కారణంగా దేశంలో వంటగ్యాస్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడింది. దేశంలోని వివిధ నగరాల్లో వంటగ్యాస్ కొరత తీవ్రమైంది. డొమెస్టిక్, కమర్షియల్ అనే తేడా ఏదీ ఉండట్లేదు. అన్ని వర్గాల వారి మీదా దీని ప్రభావం పడింది. హోటళ్ల యజమానులు ఏకంగా సెలవులను ఇచ్చుకునే పరిస్థితి తలెత్తిందంటే దీని తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఏపీ, తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి తలెత్తింది. వంట వండటానికి ఇతర వనరులపై ఆధారపడాల్సి వస్తోంది.ఈ పరిణామాల మధ్య ఎల్పీజీ వంటగ్యాస్ తో కూడిన భారీ కార్గో షిప్ కర్ణాటకలోని మంగళూరుకు చేరింది. కొద్దిసే పటి కిందటే మంగళూరు న్యూ పోర్ట్ లో లంగర్ వేసింది. అమెరికాలోని టెక్సాస్ నుండి ఎల్‌పీజీని మోసుకొచ్చిన పైక్సిస్ పయనీర్ అనే భారీ కార్గో షిప్ ఇది. మొత్తం 72,700 టన్నుల లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ తీసుకొచ్చింది. 13వ బెర్త్‌లో లంగర్ వేసినట్లు న్యూ మంగళూరు పోర్ట్ అథారిటీ డైలీ వెస్సెల్ పొజిషన్ తెలిపింది.సింగపూర్ జెండా ఈ ట్యాంకర్ ఇక్కడికి చేరుకుంది. బయలుదేరే ముందు 72,700 టన్నుల ఎల్పీజీని ఇందులో లోడ్ చేశారు. దీన్ని ప్రాధాన్యతారంగాలుగా విభజించారు. ఏజిస్ లాజిస్టిక్ లిమిటెడ్ కోసం 16,714 టన్నుల ఎల్పీజీని అన్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అంతకుముందు మార్చి 18న సుమారు 80,800 మెట్రిక్ టన్నుల ముడిచ మురుతో కూడిన జాగ్ లాడ్కీ అనే ట్యాంకర్ ముంద్రా పోర్ట్‌కు చేరుకుంది.దీంతో పాటు సుమారు 47,000 మెట్రిక్ టన్నుల ఎల్పీజీని తీసుకొచ్చిన నందాదేవి కార్గో షిప్.. వడినార్ పోర్ట్‌కు చేరింది. అలాగే శివాలిక్ కార్గో వెసెల్ కూడా ముంద్రాలో లంగర్ వేసింది. వీటి ద్వారా దాదాపుగా లక్ష మెట్రిక్ టన్నుల ఎల్పీజీ భారత్ కుఅందింది. దీనికి అదనంగా ఇప్పుడు తాజాగా పైక్సిస్ పయనీర్ మంగళూరుకు రావడంతో మరో 72,700 టన్నుల ఎల్పీజీ అందిన ట్లయి ంది.పోర్ట్ అథారిటీ అధికారులు అందించిన వివరాల ప్రకారం.. ఈ నెల 29న అమెరికా నుండి 30,000 టన్నుల ఎల్పీజీతో కూడిన మరో ట్యాంకర్ ఇక్కడికి రావాల్సి ఉంది. హిం దూస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ కోసం ఈ ఎల్పీజీని వినియోగిస్తారు. మంగ ళూరులోని హెచ్పీసీఎల్ లో ఈ ఎల్పీజీ అన్ లోడ్ అవుతుంది. అనంతరం దీన్ని స్థానిక బాట ్లింగ్ ప్లాంట్‌లకు సరఫరా చేస్తారు. మంగ ళూరు-బెంగళూరు ఎల్పీజీ పైప్‌లైన్ ద్వారా బెంగళూరు, ఇతర అవుతుంది.

# కొడుకు హత్యకు కిరాయి హంతకుడ్ని నియమించిన మహిళ.. ఆమెను హత్య చేసి డబ్బుతో పరార్





రాయ్‌పూర్: ఆస్తి వివాదం నేపథ్యంలో పెద్ద కుమారుడ్ని చంపాలని అతడి తల్లి ప్లాన్ చేసింది. కిరాయి హంతకుడ్ని నియమించింది. అయితే అతడు ఆ మహిళనే హత్య చేశాడు. పది లక్షల డబ్బు, నగలు దోచుకుని పారిపోయాడు. ఐదేళ్ల తర్వాత ఆ నిందితుడ్ని పోలీసులు అరెస్ట్ చేశారు. 2021లో ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో నివసించే ఒక కుటుంబంలో ఆస్తి వివాదం మొదలైంది. దీంతో శకుంతల యాదవ్, తన చిన్న కొడుకు అమిత్ యాదవ్‌తో కలిసి తన పెద్ద కొడుకును చంపడానికి ప్లాన్ వేసింది. వారికి తెలిసిన ఆసుపత్రి సెక్యూరిటీ గార్డు మిశ్రాను నియమిం చుకున్నారు. పెద్ద కుమారుడి హత్య కోసం రూ. 4 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. అతడికి అడ్వాన్స్‌గా లక్ష చెల్లించారు.కాగా, ఆ డబ్బు తీసుకున్న మిశ్రా తన గ్రామానికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో శకుంతల, ఆమె చిన్న కొడుకు అమిత్ చివరకు అతడ్ని గుర్తించారు. పెద్ద కుమారుడ్ని హత్య చేయకపోవడంతో అడ్వాన్స్‌గా ఇచ్చిన లక్ష తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారి ఇంటికి వచ్చి ఆ డబ్బు ఇస్తానని అతడు హామీ ఇచ్చాడు.మరోవైపు కొన్ని రోజుల తర్వాత రాయ్‌పూర్‌కు మిశ్రా చేరుకున్నాడు. సహచరుడు కేతన్ తివారీతో కలిసి శకుంతల ఇంటికి వెళ్లాడు. ఆమె ఒంటరిగా ఉండటాన్ని గమనించారు. దీంతో ఇద్దరూ కలిసి తాడుతో శకుంతల గొంతునొక్కి హత్య చేశారు. ఆ ఇంట్లో ఉన్న పది లక్షల డబ్బు, బంగారు నగలు దోచుకుని పారిపోయారు.కాగా, శకుంతల హత్య, ఆ ఇంట్లో దోపిడీపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే నిందితుడైన మిశ్రా పోలీసుల గప్పి పలు ప్రాంతాల్లో తిరిగాడు. మొబైల్ ఫోన్ వాడలేదు. పాన్, ఆధార్ వంటి గుర్తింపు పత్రాలను ఉపయోగించకుండా అజ్ఞాతంలోకి వెళ్ళిపోయాడు. పలు ప్రాంతాలు మారుతూ 2022లో గుజరాత్‌లోని అహ్మదా బాద్‌కు చేరుకున్నాడు. నరోడా ప్రాంతంలో అతడు స్థిరపడ్డాడు. ఎవరికీ అనుమానం రాకుండా జీవిస్తున్నాడు.


మరోవైపు, మిశ్రా గురించి సమాచారం అందుకున్న అహ్మదాబాద్ క్రైమ్ బ్రాంచ్ పోలీ సులు అతడ్ని అరెస్ట్ చేశారు. వృద్ధురాలి హత్య, దోపిడీ కేసులో ఐదేళ్లుగా పోలీసుల కళ్లగప్పి అతడు తిరుగుతున్నట్లు తెలుసుకున్నారు.

ఈ కేసులోని

ఇతర నిందితులను గుర్తించేందుకు ప్రయ త్నిస్తున్నట్లు

పోలీస్ అధికారి వెల్లడించారు.

# అమెరికాపై దాడి చేయలేం.. ఢిల్లీ, ముంబైపై బాంబులు వేస్తాం



అమెరికా :పశ్చిమాసియా యుద్ధం రోజురోజుకు తీవ్రమవుతున్న వేళ పాకిస్థాన్ మాజీ దౌత్యవేత్త అబ్దుల్ బసిత్‌రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ అమెరికా తమ దేశంపై దాడికి పాల్పడితే.. తాము భారత్‌లోని ఢిల్లీ, ముంబై నగరాలపై బాంబులు వేస్తామని బసిత్ వివాదా నికి తెర తీశారు. అమెరికా జాతీయ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసీ గబ్బార్డ్ వ్యాఖ్యలకు కౌంటర్‌గా ఆయన భారత్‌పై విషంగక్కారు. కిస్థాన్ తమ దీర్ఘ శ్రేణి క్షిపణులతో అమెరికాలో విధ్వంసం సృష్టిం చగలదు అని తులసీ పేర్కొనడంపై స్పందించిన బసిత్ తమ ఆయుధ సంపత్తి గురించి మాట్లాడారు.అమెరికా ఇంటెలిజెన్స్ కమిటీ హౌస్‌కు 2026లో ముప్పు విశ్లేషణకు సంబంధించిన నివేదికను తులసీ గబ్బార్డ్ సమర్పించారు. ఈ నివేదికలో ఆమె పాకిస్థాన్ నుంచి ముప్పు పొంచి ఉందని తెలిపారు. పాకిస్థాన్ క్షిపణులు తమ ప్రాంతంపై దాడి చేయగలవు అని ఆమె పేర్కొనడంపై అబ్దుల్ బసిత్‌తో స్పందిస్తూ.. భారతీయులరాలైన తులసీ గబ్బార్డ్ పాకిస్థాన్‌పై వ్యతిరేకత వెలిబుచ్చడంలో ఆశ్చర్యమే లేదని అన్నారు. 'ఆమె భారతీయురాలు. పాకిస్థాన్ చేపట్టే నియంత్రణ చర్యలన్నీ భారత్‌కే వర్తిస్తాయి.ఆమె మా క్షిపణులను చూశారు. కానీ, భారత్‌కు అగ్ని 5, అగ్ని 6 వంటి ఖండాంతర క్షిపణులు ఉన్నాయి. వాటిలా సుదూర లక్ష్యాలను ఛేదించే మిస్సైల్స్ మాకు లేవు. మేము కనీసం ఇజ్రాయేల్‌ను అయినా టార్గెట్ చేస్తాం' అని పాకిస్థాక్‌కు చెందిన ఏబీఎన్ న్యూస్‌లో బసిత్ వెల్లడించారు. అంతేకాదు.. పాకిస్థాన్ క్షిపణుల సామర్థ్యం గురించి మాట్లాడేటప్పుడు భారత దేశం ప్రస్తావనను అమెరికా తీసుకు రాదని తాను భావించానని బసిత్ అన్నారు. ఆ పరిస్థితి వస్తేఇరాన్‌పై యుద్ధానికి దిగిన ఇజ్రాయేల్, అమెరికాలు పాకిస్థాన్‌లోని అణు ఇంధన కేంద్రాలపై దాడి చేసే అవకాశముందని బసిత్ అన్నారు. 'ఇరాన్‌లో పరిస్థితులు అనుకూలి ంచకుంటే ఇజ్రాయేల్ కన్ను అమెరికాపై పడుతుంది. అప్పుడు అమెరికా మా దేశంలోని అణు ఇంధన స్థావరాలను లక్ష్యం చేసుకునే అవకాశముంది. ఇది అసాధ్యమే. కానీ ఒకవేళ ఆ పరిస్థితి వస్తే అమెరికా ఆలోచించదు. అమెరికా మా అణు ఇంధనాల పరిధిలో లేదు. అప్పుడు మేము భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటాం. ఒకవేళ అమెరికా మాపై దాడులు చేస్తే మేము భారత్‌పై దాడి చేసేందుకు ఏమాత్రం ఆలోచించం. ఆ దేశంలోని ముంబై, ఢిల్లీలో విధ్వంసం సృష్టిస్తాం. ఆ తర్వాత ఏం జరుగుతుందో అప్పుడు చూసుకుంటాం' అని అని అబ్దుల్ బసిత్ పాక్‌పై ఎవరు కన్నేసిన తమ టార్గెట్ మాత్రం ఇండియానే అని పేర్కొన్నారు .అమెరికాతో సంబంధాల గురించి కూడా ప్రస ప్రస్తావించిన ఆయన.. అమెరికా వ్యూహాత్మక భాగస్వామి భారతదేశం. పాకిస్థాన్‌కు కూడా అమెరికాతో మంచి సంబంధాలే ఉన్నాయి. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడయ్యాక ఇరుదేశాల మధ్య కొన్ని అంశాలు మెరుగుపడ్డాయి. అయితే.. దీర్ఘ కాలంలో ఆ దేశం మాకు వ్యూహాత్మక భాగస్వామి కాదని గుర్తుంచుకోవాలి. చైనా పాకిస్థాన్ తరహాలో భారత్ అమెరికా

వ్యూహాత్మక భాగస్వాములు అని వివరించారు.

# భారత నౌకాదళంలోకి ఐఎన్ఎస్ తారాగిరి.. ఏప్రిల్ 3న నేవీ అమ్ములపొదలోకి



న్యూఢిల్లీ:ఇండియన్ నేవీ అత్యాధునిక 'మిస్సైల్ పవర్ హౌస్ చేరబోతోంది. స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన స్టెల్త్ యుద్ధనౌక 'ఐఎన్ఎస్ తారాగిరి ఏప్రిల్ 3న అధికారికంగా నౌకాదళంలో ప్రవేశించనుంది. ఈ విషయాన్ని రక్షణరంగ అధికారులు తెలిపారు. అత్యాధునిక ఆయు ధాలు, రాడార్ల వ్యవస్థతో నిర్మించిన ఈ యుద్ధ నౌక విశాఖపట్నం జరిగే కమిషన్ కార్యక్రమంలో రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతులు మీదుగా నేవీ అమ్ములపొదిలో చేరు తుంది.మన దేశం యుద్ధ నౌకల నిర్మాణం, రూపకల్పనలో స్వయంసమృద్ధి శక్తిగా ఎదుగు తోందని చెప్పడానికి తారాగిరి నిదర్శనం. ఈ నౌక 6,670 టన్నుల బరువు ఉంటుంది. ప్రాజెక్టు 17ఎ క్లాస్‌లో ఇది నాలుగో నౌక. మజ్‌గావ్ డాక్ షిప్‌బిల్డింగ్ లిమిటెడ్ నిర్మించిన మూడో నౌక. కంబైన్డ్ డీజిల్ లేదా గ్యాస్ ప్లాంట్‌తో నడిచే తారాగిరి, అధిక వేగం, అత్యధి కకాలం ప్రయాణించే శక్తితో బహుముఖ నౌకా కార్యకలాపాలు నిర్వహిస్తుంది. ప్రపంచస్థాయి ఆయుధాగారం ఈ నౌక సొంతం. ఇందులో సూపర్‌సోనిక్ వేగం కలిగిన బ్రహ్మోస్ వంటి ఉపరితలం నుంచి ఉపరితలపైకి ప్రయోగించే క్షిపణులు, మధ్యస్థ స్థాయి ఉపరితలం నుంచి గగనతలంపైకి ప్రయోగించే క్షిపణులు, ఒకేసారి పలు లక్ష్యాలను గుర్తించి ట్రాక్ చేయగల మల్టీ ఫంక్షన్ రాడార్, ప్రత్యేకతలతో కూడి శత్రు జలాంతర్గాములపైకి దాడి చేయగల యుద్ధసామగ్రి ఉంటాయి.శత్రు దాడులను సిబ్బంది క్షణాల్లో తిప్పికొట్టేలా కాంబాట్ మేనేజ్‌మెంట్ సిస్టంతో వీటిని అనుసంధానించారు. మునుపటి డిజైన్ల కన్నా ఎంతో ఆధునికంగా రూపొందించిన ఈ యుద్ధనౌక.. శత్రు రాడార్లకు చిక్కకుండా ప్రత్యర్థులపై విరుచుకుపడుతుంది. ఈ నౌకలో 75 శాతంపైగా స్వదేశీ పరికరాల వినియోగంలో 200కుపైగా ఎంఎస్ఎంఈ సంస్థలు పాలుపంచుకున్నాయని, వేలాది మందికి ఉపాధి లభించిందని అధికారులు చెప్పారు. ప్రభుత్వ ఆత్మనిర్భరత కార్యక్రమానికి, స్వదేశీ నౌకాశ్రయాల అత్యాధునిక ఇంజనీరింగ్ సామర్థ్యాలకు ఇది ప్రతిరూపమని కేంద్ర రక్షణ శాఖ తెలిపింది. సముద్ర జలాల్లో అగ్రశ్రేణి వేటగాడిగానే కాకుండా, ఆధునిక దౌత్యంలోని సంక్లిష్టతలను, మానవీయ సంక్షోభాలను ఎదుర్కోవడానికి తారాగిరిని నిర్మించినట్లు అధికారులు చెప్పారు.

# స్టేడియం ఖాళీ.. కుర్చీలు ఫుల్ పీఎస్‌ఎల్ అంటే ఇదేనా నాయనా




పాకిస్థాన్ సూపర్ లీగ్(గూబా 2026) 2026 సీజన్ ప్రారంభానికి ముందే ఆ దేశ క్రికెట్ అభిమానులకు షాకింగ్ న్యూస్ అందింది. మార్చి 26 నుంచి ప్రారంభం కానున్న ఈ మెగా టోర్నమెంట్‌లో ఈ సారి స్టేడియాల్లోకి ప్రేక్షకులను అనుమతించకూడదని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) నిర్ణయించింది. దేశంలో నెలకొన్న అసాధారణ పరిస్థితుల దృష్ట్యా ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ అధికారికంగా ప్రకటించారు .రెండు నగరాలకే పరిమితం.. ప్రారంభ వేడుకల్లేవ్ వాస్తవానికి పాకిస్థాన్ సూపర్ లీగ్ టోర్నీని ఆరు నగరాల్లో నిర్వహించాలని ప్లాన్ చేశారు. కానీ ప్రస్తుత పరిస్థితుల వల్ల కేవలం కరాచీ, లాహోర్ నగరాల్లోనే మ్యాచ్ లు జరగనున్నాయి. అంతే కాకుండా ఈ సారి పీఎస్‌ఎల్ 2026 ప్రారంభ వేడుకలను కూడా రద్దు చేస్తున్నట్లు మొహ్సిన్ నఖ్వీ స్పష్టం చేశారు. పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చేవరకు స్టేడియంలోకి ప్రేక్షకులను అనుమతించే ప్రసక్తే లేదని నఖ్వీ తేల్చి చెప్పారు.ఈ విషయంపై పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ మాట్లాడుతూ.. "పీఎస్‌ఎల్ మా ఇంటర్నేషనల్ బ్రాండ్. ఇందులో విదేశీ ఆటగాళ్లు కూడా ఉన్నారు. కాబట్టి టోర్నీని రద్దు చేయలేం. అయితే 25-30 వేల మందిని స్టేడియానికి పిలిచే పరిస్థితి ఇప్పుడు లేదు" అని పేర్కొన్నారు. ప్రధాని షెహబాజ్ షరీఫ్, భద్రతా సంస్థలతో చర్చించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. దేశంలో ఇంధన సంక్షోభం కారణంగా ప్రజల రాకపోకలను పరిమితం చేయాలని.. పాఠశాలలకు సెలవులు ఇచ్చి వర్క్ ఫ్రమ్ హోం అమలు చేస్తున్న నేపథ్యంలో క్రికెట్ మ్యాచ్ లకు వేల మందిని ఆహ్వానించడం సరికాదని నఖ్వీ అభిప్రాయపడ్డారు.టికెట్ డబ్బులు రీఫండ్ఇప్పటికే టికెట్లు కొనుగోలు చేసిన అభిమానులకు వచ్చే 72 గంటల్లో డబ్బులు రీఫండ్ చేస్తామని బోర్డు ప్రకటించింది. అలాగే ప్రేక్షకులను అనుమ తించక పోవడం వల్ల ఫ్రాంచైజీలకు వచ్చే నష్టాన్ని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు పరిహారంగా చెల్లించనుంది.పాకిస్థాన్ సూపర్ లీగ్ 2026 పూర్తి వివరాలుఈ సారి పాకిస్థాన్ సూపర్ లీగ్ చరిత్రలో మొదటిసారిగా 8 జట్లు తలపడనున్నాయి. మార్చి 26 నుంచి మే 3 వరకు మొత్తం 44 మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ సారి హైదరాబాద్ కింగ్స్‌మెన్, ఇస్లామాబాద్ యునైటెడ్, కరాచీ కింగ్స్, లాహోర్ ఖలందర్స్, ముల్తాన్ సుల్తాన్స్, పెషావర్ జల్మీ, క్వెట్టా గ్లాడియేటర్స్, రావల్పిండి పిండిస్ జట్లు పాల్గొననున్నాయి. ప్రతి జట్టు 10 మ్యాచ్‌లు ఆడుతుంది.

## పంత్‌కు ప్రమోషన్.. మిడిలార్డర్ బ్యాటర్‌గా విధ్వంసక హిట్టర్..




ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్ బ్యాటింగ్ ఆర్డర్ మారనుంది. నాలుగు, ఐదో స్థానాల్లో ఆడిన పంత్ ఈ ఎడిషన్‌లో మూడో స్థానంలో క్రీజులోకి రానున్నాడు. పవర్ ప్లేలో వికెట్ పడితే.. వేగంగా పరుగులు రాబట్టే బాధ్యతను కెప్టెన్‌కు అప్పగించింది లక్నో యాజమాన్యం. నిరుడు నికోలస్ పూరన్ మూడులో ఆడగా.. ఈసారి పంత్ చెలరేగిపోనున్నాడు.పంతొమ్మిదో సీజన్‌లో కొత్త జెర్సీ, కొత్త లోగోతో లక్నో సూపర్ జెయింట్స్ బరిలోకి దిగుతోంది. ఈసారైనా ఐపీఎల్ ట్రోఫీ గెలవాలనే కసితో ఉన్న లక్నో జట్టు అయోధ్య రాముడిని దర్శించుకుంది కూడా. మెగా టోర్నీకి ఆరు రోజులు ఉన్నందున అన్ని విభాగాలను సరి చూసుకుంటున్న రిషభ్ పంత్ సేన బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పు చేయాలనుకుంటోంది. గత సీజన్‌లో మూడో స్థానంలో ఆడిన నికోలస్ పూరన్‌ను మిడిలార్డర్‌లో ఆడించి.. సారథికి ప్రమోషన్ ఇవ్వాలనుకుంటోంది.

## ఐపీఎల్ మధ్యలో లండన్‌కు ప్రత్యేక విమానం డిమాండ్.. కోహ్లీ రియాక్షన్ ఇదే



లండన్‌ను తన రెండో ఇల్లుగా మార్చుకున్న విరాట్ కోహ్లీ వన్డేలుంటే తప్ప భారత్‌కు రావడం లేదు. కుటుంబంతో అక్కడే స్థిరపడిన కోహ్లీ ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్ కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్క్వాడ్‌తో కలిశాడు. ప్రాక్టీస్ సెషన్‌లో సహచరుల్లో స్ఫూర్తి నింపిన విరాట్.. తాను సీజన్ మధ్యలో లండన్‌కు చార్టర్ ఫ్లయిట్ డిమాండ్ చేశాననే వార్తల్ని కొట్టిపారేశాడు. ఆదివారం ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్ నవ్వుతున్న ఎమోజీలు పోస్ట్‌తో అవన్నీ వదంతులే అని తేల్చేశాడీ ఆర్సీబీ మాజీ సారథి. ఐపీఎల్‌లో 18 ఏళ్లుగా ఆర్సీబీకే ఆడుతున్న విరాట్ కోహ్లీ నిరుడు తన కలను నిజం చేసుకున్నాడు. రెండుసార్లు ఫైనల్లో తడబడిన బెంగళూరు మూడో ప్రయత్నంలో విజేతగా నిలవడంతో కోహ్లీ భావోద్వేగానికి లోనవ్వడం చూశాం. డిఫెండింగ్ ఛాంపియన్‌గా పంతొమ్మిదో సీజన్‌లో ఆడనున్న బెంగళూరు జట్టుకు కఠిన సవాళ్లు ఎదురవుతాయని సహచరులను కోహ్లీ హెచ్చరించాడు. ఈ నేపథ్యంలో అతడిపై కొన్ని వదంతులు సోషల్ మీడియాలో వ్యాపించాయి.మ్యాచ్ విరామాల్లో లండన్ వెళ్లి వచ్చేలా ప్రత్యేక విమానం ఏర్పాటు చేయాలని ఫ్రాంచైజీని డిమాండ్ చేశాడనే వార్తలు వైరలయ్యాయి. 'ఆర్సీబీ మ్యాచ్‌లకు మూడు రోజుల విరామం లభిస్తే లండన్ వెళ్లాలని అతడు భావిస్తున్నాడు. మరుసటి మ్యాచ్‌కు ముందురోజు భారత్‌కు వచ్చేలా ప్లాన్ చేసుకుంటున్నాడు'
అని కొన్ని కథనాలు వచ్చాయి.

# పాకిస్తాన్ సూపర్ లీగ్ వద్దు మొర్రో: మరో కీ ప్లేయర్ గుడ్ బై: ఐపీఎల్ లో రీప్లేస్

పాకిస్తాన్ సూపర్ లీగ్ కు మరో కీలక ఆటగాడు దూరం అయ్యాడు. ఐపీఎల్ లో ఆడనున్నాడు. గాయం కారణంగా తప్పుకొన్న సామ్ కరన్ స్థానంలో రాజస్థాన్ రాయల్స్ అతన్ని తీసుకోబోతోంది. అతనితో కాంట్రాక్ట్ కుదుర్చుకోవడం దాదాపుగా ఖాయమైంది.
దీంతో- పాకిస్తాన్ సూపర్ లీగ్ నుండి అర్ధాంతరంగా తప్పుకొన్న మరో ప్లేయర్ కానున్నాడు. తొలుత జింబాబ్వేకు చెందిన బ్లెస్సింగ్ ముజరబానీ పీఎస్ఎల్ తో కాంట్రాక్ట్ తెంచుకున్నాడు.ఆ ప్లేయర్ మరెవరో కాదు- శ్రీలంకకు చెందిన డాసన్ షనక. పీఎస్ఎల్ నుండి ఐపీఎల్ కు మారనున్నాడు. గాయం కారణంగా తప్పుకొన్న సామ్ కరన్ స్థానంలో రాజస్థాన్ రాయల్స్ అతన్ని తీసుకోబోతోంది. రాజస్థాన్ రాయల్స్ ప్రతినిధి ఈ విషయాన్ని వెల్లడించినట్లు క్రిక్ బజ్ తెలిపింది. డాసన్ షనకను జట్టులోకి తీసుకోబోతున్నామని ఫ్రాంచైజీ ప్రతినిధి నిర్ధారించినట్లు తెలిపింది. కొన్ని లాంఛనాలు మిగిలి ఉన్నాయని, శ్రీలంక




క్రికెట్ కు సంబంధించిన కొన్ని డాక్యుమెంట్లను పూర్తి చేయాల్సి ఉందని అన్నారు.

గత ఏడాది డిసెంబర్‌లో అబుదాబిలో జరిగిన మినీ వేలంలో షనక అన్‌సోల్డ్ అయ్యాడు. అతన్ని ఏ ఐపీఎల్ ఫ్రాంఛైజీ కూడా తీసుకోలేదు. ఆ తర్వాత పీఎస్ఎల్ వేలంలో పాల్గొన్నాడు. లాహోర్ ఖలందర్స్ అతన్ని 75 లక్షల పాకిస్తాన్ కరెన్సీకి కొనుగోలు చేసింది. అదే సమయంలో అనూహ్యంగా ఐపీఎల్ లో అడుగు పెట్టాల్సి వచ్చిందతనికి.
పీఎస్ఎల్ నుండి ఐపీఎల్ కు మారిన రెండో ఆటగాడు షనక. జింబాబ్వే ప్లేయర్ బ్లెస్సింగ్ ముజరబానీ గతంలో ఇస్లామాబాద్ యునైటెడ్ ఒప్పందం రద్దు చేసుకొని కోల్‌కతా నైట్ రైడర్స్‌లో చేరాడు. ముస్తాఫిజుర్ రెహమాన్ స్థానంలో అతడిని తీసుకుంది కోల్ కత నైట్ రైడర్స్. అంతకుముందు సౌతాఫ్రికా ప్లేయర్ కార్బిన్ బోష్ కూడా పీఎస్ఎల్ కు గుడ్ బై చెప్పాడు. గత సంవత్సరం పెషావర్ జల్మీ ఆఫర్‌ను తిరస్కరించిన అతను ముంబై ఇండియన్స్‌లో చేరాడు. దీంతో పీఎస్ఎల్ అతనిపై చర్యలు తీసుకుంది. బోష్‌ను సంవత్సరం పాటు నిషేధించింది.రాజస్థాన్ రాయల్స్ షనకను ఎంపిక చేయడం పెద్దగా ఆశ్చర్యాన్ని కలిగించదు.

# హోటల్స్ కు గుడ్ న్యూస్: కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కోటా పెంపు

గత కొన్ని వారాలుగా గ్యాస్ కొరతతో అల్లాడిపోతున్న హోటళ్లు, రెస్టారెంట్లు, ఆహార తయారీ యూనిట్లకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. దేశీయంగా గ్యాస్ ఉత్పత్తి పుంజుకోవడంతో, రాష్ట్రాలు...
కేంద్రపాలిత ప్రాంతాలకు వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ల కేటాయింపును శనివారం మరో 20 శాతం పెంచుతున్నట్లు ప్రకటించింది. దీంతో పారిశ్రామిక, వాణిజ్య అవసరాలకు అందుబాటులో ఉండే గ్యాస్ సరఫరా ఇప్పుడు 50 శాతానికి చేరుకుంది.
పశ్చిమాసియాలో గత మూడు వారాలుగా సాగుతున్న యుద్ధం వల్ల అంతర్జాతీయంగా ఇంధన సరఫరాల్లో తీవ్ర అంతరాయం ఏర్పడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో గృహ అవసరాలకు వాడే 14.2 కిలోల వంటగ్యాస్ సిలిండర్లకు కొరత రాకుండా చూసేందుకు, ప్రభుత్వం తొలుత వాణిజ్య సంస్థలకు సరఫరాను దాదాపు నిలిపివేసింది. అయితే, పరిస్థితి క్రమంగా మెరుగుపడటంతో దశలవారీగా ఈ సరఫరాను పెంచుతూ వస్తోంది. తాజా నిర్ణయంతో హోటళ్లు, పారిశ్రామిక క్యాంటీన్లు, కమ్యూనిటీ కిచెన్లు మరియు ఆహార శుద్ధి యూనిట్లకు గ్యాస్ కష్టాలు తీరనున్నాయి.
అదనపు గ్యాస్ కేటాయింపులు పొందాలంటే కేంద్ర ప్రభుత్వం కొన్ని నిబంధనలను విధించింది. చమురు మంత్రిత్వ శాఖ ఆదేశాల



ప్రకారం.. వాణిజ్య సంస్థలు తప్పనిసరిగా చమురు కంపెనీల వద్ద రిజిస్టర్ చేసుకోవాలి. అంతేకాకుండా, భవిష్యత్తులో పైపుల ద్వారా సహజ వాయువు పొందేందుకు దరఖాస్తు చేసుకున్న సంస్థలకే ఈ అదనపు కేటాయింపులు వర్తిస్తాయి. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పైపుల ద్వారా గ్యాస్ సరఫరా చేసే ప్రాజెక్టులను వేగవంతం చేయాలని కేంద్రం స్పష్టం చేసింది.
మరోవైపు, సామాన్య ప్రజలకు అందించే వంటగ్యాస్ సరఫరా ప్రస్తుతం సుస్థిరంగా ఉందని ప్రభుత్వం భరోసా ఇచ్చింది. గ్యాస్ అయిపోతుందనే భయంతో అడ్వాన్స్ బుకింగ్‌లు చేసుకోవాల్సిన అవసరం లేదని, పంపిణీ కేంద్రాల వద్ద తగినంత స్టాక్ అందుబాటులో ఉందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. నిర్ణీత గడువు ప్రకారం బుక్ చేసుకుంటే సాధారణ డెలివరీ ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేశాయి.

## ఐపీఎల్ కోసం పాకిస్థాన్ సూపర్ లీగ్‌కు డుమ్మా.. రాజస్థాన్ గూటికి శ్రీలంక కెప్టెన్




ప్రపంచంలోనే పాపులర్ టీ20 లీగ్‌గా పేరొందిన ఐపీఎల్ కోసం పలువురు క్రికెటర్లు పాకిస్థాన్ సూపర్ లీగ్‌ను వీడుతున్నారు. ఇప్పటికే జింబాబ్వే ఆటగాడు బ్లెస్సింగ్ ముజరబాని ) పీఎస్‌ఎల్‌కు గుడ్ బై చెప్పేసి కోల్‌కతా నైట్ రైడర్స్ స్క్వాడ్‌లో చేరగా.. శ్రీలంక కెప్టెన్ దసున్ శనక సైతం పీఎస్‌ఎల్ నుంచి వైదొలగనున్నాడు. ఇటీవల పొట్టి ప్రపంచకప్‌లో చెలరేగిన శనకతో రాజస్థాన్ రాయల్స్ ఒప్పందం చేసుకోనుంది.ఇండియన్ ప్రీమియర్ లీగ్ పంతొమ్మిదో సీజన్ మరో ఆరు రోజుల్లో ప్రారంభమవ్వనుంది.


# ఏప్రిల్ 1 నుంచి కొత్త రూల్స్.. రూ.10 లక్షలు దాటితే పాన్ తప్పనిసరి..

పాన్ కార్డుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం మరికొన్ని మార్పులు చేపట్టింది. ఆర్థిక లావాదేవీల్లో నిత్యం ఉపయోగించే పాన్ కార్డుకు సంబంధించి కీలక మార్పులను ప్రకటించింది. లావాదేవీల పరిమితులను గణనీయంగా పెంచింది. తాజాగా ఆదాయపు పన్ను నిబంధనలు-2026ను కేంద్రం నోటిఫై చేసింది. ఇందులో భాగంగా పాన్ కార్డుకు సంబంధించిన లావాదేవీ పరిమితులను సవరించింది. ఈ కొత్త రూల్స్ ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమల్లోకి రాబోతున్నాయి ఒక ఆర్థిక సంవత్సరంలో మీ బ్యాంకు ఖాతాలో రూ.10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ నగదును ఒకేసారి లేదా విడతల వారీగా జమ చేసినా, విత్ డ్రా చేసినా పాన్ వివరాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఒకటే బ్యాంకులో అయినా లేదా వేర్వేరు బ్యాంకుల్లో అయినా ఈ నిబంధన వర్తిస్తుంది. ప్రస్తుతం ఒక రోజులో రూ.50 వేలు దాటితేనే పాన్ కార్డు అడుగుతున్నారు
ఇళ్లు, స్థలాల కొనుగోళ్లు, అమ్మకాలు, బహుమతి లేదా డెవలప్మెంట్ ఒప్పందాల విషయంలో లావాదేవీ విలువ రూ.20 లక్షలు దాటితే పాన్ వివరాలు ఇవ్వాలి. ప్రస్తుతం ఈ పరిమితి రూ.10 లక్షలుగా ఉంది. స్థిరాస్తి ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలోనే ఈ పరిమితిని రెట్టింపు చేశారు



హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్లు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలకు చేసే చెల్లింపులు రూ.లక్ష దాటితే ఇకపై పాన్ సమర్పించాలి. ప్రస్తుతం హోటళ్లు, రెస్టారెంట్ల బిల్లు రూ.50 వేలు దాటితేనే పాన్ అడుగుతున్నారు. ఈ పరిమితిని కూడా రెట్టింపు చేశారు.ఏప్రిల్ 1 తర్వాత, బైక్‌లతో పాటు ఏ మోటారు వాహనం కోనుగోలు చేసినా, దాని విలువ రూ.5 లక్షలు దాటితే పాన్ సమర్పించాలి. ప్రస్తుతం బైక్‌ల కొనుగోలు సమయంలో పాన్ సమర్పించాల్సిన అవసరం లేదు. కొత్త చట్టం ప్రకారం బైక్‌ల కొనుగోళ్ల సమయంలో కూడా పాన్ సమర్పించాలి. ప్రస్తుతం ధరతో సంబంధం లేకుండా కార్లు, ఇతర మోటార్ వాహనాలు కొంటే పాన్ తప్పనిసరి. కొత్త చట్టంలో రూ.5 లక్షల పరిమితిని తీసుకొచ్చారు (ఝఇ తీబశ్రీవం 2026).

## జియోకు చుక్కలు చూపించేలా భారీ స్కెచ్





దేశీయ టెలికాం రంగంలో త్వరలో ఒక సంచలనం నమోదు కాబోతోంది. మొబైల్ సిగ్నల్ దొరక్క, 5+ సేవలు అందక ఇబ్బంది పడుతున్న కోట్లాది మంది వినియోగదారులకు ఊరటనిచ్చేలా వోడాఫోన్ ఐడియా మధ్య మౌలిక వసతుల భాగస్వామ్యంపై చర్చలు మొదలయ్యాయి. ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు, దేశవ్యాప్తంగా నెట్‌వర్క్ విస్తృతిని పెంచడమే లక్ష్యంగా ఈ రెండు సంస్థలు తమ టవర్లు, ఫైబర్ మరియు స్పెక్ట్రమ్‌ను పంచుకోవాలని యోచిస్తున్నాయి. ఈ విషయాన్ని టెలికాం శాఖ పార్లమెంటరీ కమిటీకి ధృవీకరించింది.ప్రస్తుతం మార్కెట్‌లో జియో, ఎయిర్‌టెల్‌ల నుంచి ఎదురవుతున్న తీవ్ర పోటీని తట్టుకోవడంలో కొంత వెనుకబడి ఉన్నాయి. దీంతో ఇంకా 4+/5+ విస్తరణలో వేగం పుంజుకోవాల్సి ఉండగా, వోడాఫోన్ ఐడియా భారీ బకాయిలు, నిధుల లేమితో సతమతమవుతోంది. ఒకరికి బలం ఉన్న చోట మరొకరికి నెట్‌వర్క్ లేకపోవడం ఇద్దరికీ మైనస్‌గా మారింది. అందుకే, ఒకరి టవర్లను మరొకరు వాడుకోవడం ద్వారా అనవసరమైన ఖర్చులను తగ్గించుకోవాలని నిర్ణయించుకున్నారు.వోడాఫోన్ ఐడియాలో ప్రభుత్వానికి ఇప్పటికే 49% వాటా ఉంది. అంటే పరోక్షంగా ఎఐ కూడా ప్రభుత్వ భాగస్వామ్యం ఉన్న సంస్థే. అందుకే ఈ రెండు కంపెనీల మధ్య సమన్వయం కుదిరితే ప్రభుత్వ ఖజానాపై భారం కమిటీ అభిప్రాయపడింది.

# మోటోక్రాస్ రేసింగ్‌తో దూసుకొస్తున్న 'బైకర్'.. ట్రైలర్‌తో అంచనాలు పెంచిన శర్వానంద్




టాలీవుడ్ హీరో శర్వానంద్ నటిస్తున్న తాజా చిత్రం 'బైకర్' ట్రైలర్ విడుదలై సోషల్ మీడియాలో భారీ హల్‌చల్ సృష్టిస్తోంది. మోటోక్రాస్ రేసింగ్ నేపథ్యంలో రూపొందిన ఈ స్పోర్ట్స్ డ్రామా ఇండియన్ సినిమాల్లో అరుదుగా చూసే జానర్ కావడంతో ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఈ సినిమాలో శర్వానంద్ 'విక్కీ' అనే రేసర్ పాత్రలో స్టైలిష్ మేకోవర్‌తో కనిపిస్తూ ఆకట్టుకుంటున్నారు. దర్శకుడు అభిలాష్ రెడ్డి తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది. ట్రైలర్ చూస్తుంటే విజువల్స్, రేసింగ్ సన్నివేశాలు హాలీవుడ్ స్థాయిలో ఉండటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బైక్ రేసింగ్ అంటే ప్రాణం పెట్టే ఒక యువకుడు తన లక్ష్యం కోసం చేసే పోరాటాన్ని దర్శకుడు ఎమోషనల్‌గా చూపించబోతున్నట్లు అర్థమవుతోంది. ఈ సినిమాలో మరో ప్రధాన ఆకర్షణ రాజశేఖర్ పోషించిన తండ్రి పాత్ర. శర్వానంద్–రాజశేఖర్ మధ్య వచ్చే సన్నివేశాలు ట్రైలర్‌కు హైలైట్‌గా నిలిచాయి. తండ్రీకొడుకుల మధ్య ఉన్న భావోద్వేగాలకంటే, వారి మధ్య జరిగే ఇగో క్లాష్ కథకు కీలకంగా కనిపిస్తోంది. "నువ్వు అందరికంటే ముందు రాలేదు.. అందరూ నీకంటే వెనుక వచ్చారు" వంటి డైలాగ్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. టెక్నికల్ పరంగా కూడా సినిమా బలంగా కనిపిస్తోంది. సంగీత దర్శకుడు గిబ్రాన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌కు మరింత ఎలివేషన్ ఇచ్చింది. "బైకర్ అంటే స్పీడ్ కాదు.. రెస్పెక్ట్" అనే డైలాగ్ సినిమా థీమ్‌ను స్పష్టంగా తెలియజేస్తోంది. రేసింగ్ కేవలం వేగం మాత్రమే కాకుండా క్రమశిక్షణ, గౌరవం కూడా అవసరమని ఈ చిత్రం చెప్పబోతుందని అర్థమవుతోంది.వీశీజఱవం
ఇక హీరోయిన్‌గా మాళవిక నాయర్ నటిస్తుండగా, బ్రహ్మాజీ, అతుల్ కుల్కర్ణి వంటి ప్రముఖులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. శర్వానంద్ ఈ పాత్ర కోసం ఫిజికల్‌గా చేసిన కష్టం కూడా ట్రైలర్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. ఏప్రిల్ 3న విడుదల కానున్న ఈ సినిమా ట్రైలర్ ఇచ్చిన ఇంపాక్ట్ చూస్తుంటే, శర్వానంద్ కెరీర్‌లో ఇది ఒక మైలురాయిగా నిలిచే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

# బాక్సాఫీస్ వద్ద బోల్తా పడ్డ 'ఉస్తాద్ భగత్ సింగ్'.. హాలిడే సమయంలోను పుంజుకోని కలెక్షన్స్




పవర్ స్టార్ పవన్ కళ్యాణ హీరోగా, దర్శకుడు హరీష్ శంకర్ తెరకెక్కించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' భారీ అంచనాల మధ్య ఉగాది కానుకగా విడుదలైనప్పటికీ, బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ప్రభావం చూపించలేకపోతున్నట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. 'గబ్బర్ సింగ్' తర్వాత ఈ క్రేజీ కాంబినేషన్ రావడంతో అభిమానులు భారీగా ఆశలు పెట్టుకున్నారు. అయితే ఆ అంచనాలకు సరిపడే స్థాయిలో వసూళ్లు రావడం లేదనే టాక్ వినిపిస్తోంది. మార్చి 19న విడుదలైన ఈ యాక్షన్ ఎంటర్టైనర్ మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ.50 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించి మంచి ఓపెనింగ్ అందుకుంది. అయితే రెండో రోజుకే కలెక్షన్స్ భారీగా పడిపోయాయి. రెండో రోజు కేవలం రూ.11--12 కోట్ల మధ్యే వసూళ్లు రావడం గమనార్హం. వర్కింగ్ డే కావడంతో ఈ డ్రాప్ సహజమేనని అభిమానులు భావించారు. మూడో రోజు రంజాన్ హాలిడే ఉండటంతో కలెక్షన్స్ పెరుగుతాయని ఎగ్జిబిటర్లు, ట్రేడ్ విశ్లేషకులు ఆశించారు. కానీ ఆశ్చర్యకరంగా మూడో రోజు కూడా సినిమా పెద్దగా పుంజుకోలేకపోయింది. శనివారం రోజున ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ.11 కోట్ల గ్రాస్ మాత్రమే రాబట్టడం నిరాశ కలిగించే విషయం. మొత్తంగా మూడు రోజుల్లో ఈ సినిమా రూ.73 కోట్ల వరకు గ్రాస్ వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తుండగా,




కొన్ని నివేదికలు మాత్రం రూ.63 కోట్ల పరిధిలోనే కలెక్షన్స్ ఉన్నట్లు చెబుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి కొంతవరకు మెరుగ్గా ఉన్నప్పటికీ, ఓవర్సీస్ మార్కెట్‌లో మాత్రం సినిమా బలహీనంగా కనిపిస్తోంది.

# ప్రభాస్ కల్కి 2లో జేడీ చక్రవర్తి.. హైదరాబాద్ షెడ్యూల్‌లో బిజీబిజీ..



ప్రభాస్ లీడ్ రోల్‌లో నటించిన సైన్స్ ఫిక్షన్ జోనర్ కల్కి 2898 ఏడీ మహానటి ఫేం నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి సీక్వెల్ కల్కి 2 కూడా రాబోతుందని తెలిసిందే. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. సీక్వెల్‌పై ఆసక్తికర వార్త ఒకటి అభిమానులు, మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తోంది.టాలీవుడ్ యాక్టర్ జేడీ చక్రవర్తి కల్కి 2 టీంతో జాయిన్ అయ్యాడట. తాజా టాక్ ప్రకారం జేడీ చక్రవర్తి హైదరాబాద్‌లో జరుగుతున్న షెడ్యూల్‌లో దుల్కర్ సల్మాన్, అమితాబ్ బచ్చన్ కలిసి జాయిన్ అయ్యాడని ఇన్‌సైడ్ టాక్. కాగా డైరెక్టర్ నాగ్ అశ్విన్ జేడీ చక్రవర్తికి ఎలాంటి రోల్ ఇచ్చాడు.. దీనిపై నాగ్ అశ్విన్ టీం నుంచి ఏదైనా అఫీషియల్ అప్‌డేట్ వస్తుందేమో చూడాలి మరి. కల్కి 2లో దీపికా పదుకొనే ప్లేస్‌లో మరో నటిని తీసుకోనుండగా.. అది ఎవరనేది క్లారిటీ రావాల్సి ఉంది.వైజయంతీ మూవీస్ తెరకెక్కించిన కల్కి 2898 ఏడీ ప్రపంచవ్యాప్తంగా 2024 జూన్ 27న తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదలై.. గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రూ.1100 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది.

# 'కరుప్పు' కథ విజయ్ కోసం రాసిందా.. మరి సూర్యతో సెట్స్ పైకి ఎలా వచ్చింది..

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య ప్రధాన పాత్రలో దర్శకుడు ఆర్జే బాలాజీ తెరకెక్కిస్తున్న యాక్షన్ ఎంటర్టైనర్ 'కరుప్పు'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. టీజర్, ట్రైలర్, పాటలతో మంచి హైప్ క్రియేట్ చేసిన ఈ చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుండగా, తాజాగా దర్శకుడు చేసిన వ్యాఖ్యలు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆర్జే బాలాజీ ఆసక్తికర విషయం వెల్లడించారు. 'కరుప్పు' కథను మొదటగా తాను సూర్య కోసం కాకుండా తలపతి విజయ్ కోసం రాసుకున్నట్లు తెలిపారు. 20 లో మూవీ స్క్రిప్ట్ ప్రారంభించినప్పుడు కథ మరింతగా పెరిగిందని, ఈ కథకు స్టార్ హీరో అవసరమని భావించి విజయ్‌ను కలిసి పూర్తి కథ వినిపించానని చెప్పారు.వీశీజఱవం
కథ విన్న విజయ్ వెంటనే స్పందిస్తూ షూటింగ్ ఎప్పుడు మొదలుపెడతావని అడిగారని, అయితే సరైన ప్రిపరేషన్ కోసం కొంత సమయం కావాలని తాను చెప్పినట్లు బాలాజీ వివరించారు. ఇదే సమయంలో విజయ్ తన రాజకీయ ప్రయాణం, ముఖ్యంగా పార్టీ కార్యక్రమాలతో బిజీ అవ్వడంతో ఈ ప్రాజెక్ట్ ఆగిపోయిందని తెలిపారు. తర్వాత అదే కథను సూర్యకు వినిపించగా, ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని చెప్పారు. అయితే సూర్య ఇమేజ్, బాడీ లాంగ్వేజ్‌కు తగ్గట్టుగా కథలో, పాత్రలో కొన్ని మార్పులు చేసినట్లు చెప్పారు. ఈ విధంగా 'కరుప్పు' కథ విజయ్ నుంచి సూర్య వరకు రావడం, అందుకు సంబంధించిన ప్రయాణం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇక చాలా కాలంగా సరైన హిట్ కోసం



ఎదురుచూస్తున్న సూర్య, ఈ సినిమాతో స్ట్రాంగ్ కంబ్యాక్ ఇస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు.

# రాజమౌళిని మించి పోయాడుగా.. అట్లీ గోప్యతతో హైప్ క్రియేట్ చేస్తున్న బన్నీ మూవీ

సినిమాపై అంచనాలను పెంచడంలో గోప్యత కీలక పాత్ర పోషిస్తుంది. ఈ విషయంలో ఒకప్పుడు దర్శకధీరుడు రాజమౌళికు ప్రత్యేక గుర్తింపు ఉండేది. తన సినిమాల సెట్స్‌పై చిన్న సమాచారం కూడా బయటకు రాకుండా కఠినమైన నియమాలు అమలు చేస్తూ, కథ, పాత్రల లుక్స్ అన్నీ ప్రేక్షకులకు సర్‌ప్రైజ్‌గా ఉంచేవారు. ఆయన సినిమాలకు సంబంధించిన ప్రతి అంశం పూర్తిగా రహస్యంగా ఉంచడమే ఆయన ప్రత్యేకతగా నిలిచింది. అయితే ప్రస్తుతం సూపర్ స్టార్ మహేష్ బాబుతో తెరకెక్కిస్తున్న 'వారణాసి' ప్రాజెక్ట్ విషయంలో రాజమౌళి తన పాత విధానాన్ని కొంతవరకు మార్చుకున్నట్లు కనిపిస్తోంది. గతంలో టీజర్ లేదా ట్రైలర్ విడుదలయ్యే వరకు ఎలాంటి అప్‌డేట్స్ ఇవ్వని



ఆయన, ఇప్పుడు మాత్రం సినిమా నిర్మాణానికి సంబంధించిన చిన్న చిన్న విషయాలను బయటకు రానిస్తున్నాడు.వీశీజఱవం
మరోవైపు, కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ మాత్రం పూర్తిగా భిన్నమైన మార్గాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో తెరకెక్కిస్తున్న తన భారీ బయటకు రాలేదు.

# పెళ్లి తర్వాత కెరీర్ ముగియదు.. ఫ్యాషన్ వీక్‌లో షోస్టాపర్‌గా మెరిసిన మిసెస్ యూనివర్స్ షెర్రీ

అంతర్జాతీయ వేదికపై భారతీయ కీర్తి పతాకాన్ని ఎగురవేసిన మిసెస్ యూనివర్స్ 2025 షెర్రీ సింగ్, మరోసారి వార్తల్లో నిలిచింది. తాజాగా ముంబైలో జరిగిన 'లక్మే ఫ్యాషన్ వీక్ 2026' రెండవ రోజున ఆమె తన అద్భుతమైన ర్యాంప్ వాక్‌తో అందరినీ ఆశ్చర్యపరిచారు. 35 ఏళ్ల వయసులో కూడా తనలోని అజేయమైన శక్తిని, ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శిస్తూ, వివాహం మరియు వయసుపై సమాజంలో పాతుకుపోయిన మూస ధోరణులను ఆమె సవాలు చేశారు. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ పవన్ సచ్‌దేవా రూపొందించిన ప్రత్యేకమైన 'ఖాదీ డెనిమ్' దుస్తుల్లో షెర్రీ సింగ్ షోస్టాపర్‌గా మెరిశారు. ఒక ట్రెంచ్ కోట్, బాంబర్ జాకెట్, స్కర్ట్ మరియు క్రిస్ప్ షర్ట్‌తో కూడిన ఈ కాంబినేషన్ అటు సౌకర్యాన్ని, ఇటు ఫ్యాషన్‌ను అద్భుతంగా ప్రతిబింబించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "ఫ్యాషన్ అనేది కేవలం అందంగా కనిపించడం మాత్రమే కాదు, అది నా భావాలను వ్యక్తీకరించే ఒక మాధ్యమం. ఇది నాకు ఒక ప్రేమ భాష వంటిది. మీ కథను మళ్ళీ రాసుకోవడానికి వయసుతో సంబంధం లేదు. కలలను నిజం చేసుకోవడానికి ఎప్పుడూ ఆలస్యం కాదు.



# ధురంధర్ 2'పై సౌత్ హీరోల ప్రశంసలు.. తీవ్రంగా దుయ్యబట్టిన ప్రకాష్‌రాజ్

బాలీవుడ్ యాక్షన్ థ్రిల్లర్ ' ధురంధర్ 2 ' ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద రికార్డుల వేట కొనసాగిస్తోంది. రణవీర్ సింగ్ హీరోగా, దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన వసూళ్లను రాబడుతోంది. కేవలం మూడు రోజుల్లోనే రూ. 500 కోట్ల క్లబ్‌లో చేరి భార తీయ సినిమా చరిత్రలో సరికొత్త మైలురాయిని అధిగమిoచింది. థియేటర్లన్నీ హౌస్‌ఫుల్ బోర్డులతో దర్శనమిస్తుండటంతో ఈ వీకెండ్ ముగిసేసరికి వసూళ్లు రూ. 700 కోట్లకు చేరుకుంటాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.ఈ సినిమా సాధిస్తున్న విజయంపై టాలీవుడ్ అగ్ర హీరోలు మహేష్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్, రామ్ చరణ్, విజయ్ దేవరకొండ తదితరులు సోషల్ మీడియా వేదికగా దర్శకుడు ఆదిత్య ధర్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. సినిమా అద్భుతంగా ఉందంటూ వారు చేసిన ట్వీట్లు చిత్ర బృందానికి పెద్ద బూస్ట్ ఇచ్చాయి. అయితే, ఈ ప్రశంసలపై నటుడు ప్రకాష్ రాజ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో ఒక నెటిజన్ అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ ప్రకాష్ రాజ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి .'ధురంధర్ 2' ని సౌత్ స్టార్స్ అభినందిస్తున్నారు కానీ, బాలీవుడ్ స్టార్స్ ఎందుకు స్పందించడం లేదు?" అన్న ప్రశ్నకు



ఆయన స్పందిస్తూ.. "దక్షిణాదికి సైతం అబ్లిగేషన్ (కృతజ్ఞతలు తీర్చుకోవాల్సిన పరిస్థితులు/ఒత్తిళ్లు) అనేది వ్యాపించినట్టుగా ఉంది" అంటూ ఘాటుగా సమాధానమిచ్చారు. అంటే, మన హీరోలు చేస్తున్న ప్రశంసలు మనస్ఫూర్తిగా చేస్తున్నవి కాదని, కేవలం సంబంధాల కోసమో లేక ఒత్తిడి వల్ల చేస్తున్నారనే అర్థం వచ్చేలా ఆయన మాట్లాడటం వివాదానికి దారితీసింది. బాలీవుడ్‌కు చెందిన షారుఖ్, సల్మాన్, ఆమిర్ ఖాన్ వంటి అగ్ర హీరోలే పెద్దగా స్పందించని ఈ సినిమాను మన హీరోలు ఎందుకు అంతలా భుజానికెత్తుకుంటున్నారని ప్రకాష్ రాజ్ పరోక్షంగా ప్రశ్నించారు. గతంలో హిందీ చిత్రాలు 'ప్లాస్టిక్'లా కృత్రిమంగా ఉంటాయని వ్యాఖ్యానిం చిన ప్రకాష్‌రాజ్ ఈసారి నేరుగా టాలీవుడ్ స్టార్ల చర్యలను తప్పుబట్టారు . మరోవైపు కన్నడ నటి వృధా అని పేర్కొన్నారు.

# రణ్‌వీర్ సింగ్‌ని ఆశ్చర్యపరిచిన డానిష్ ఇక్బాల్ లుక్.. 'బడే సాహెబ్' పాత్ర వెనుక కష్టాలు

బాలీవుడ్ నటుడు ధనిష్ ఇక్బాల్ తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలను వెల్లడించారు. 'జూమ్'కు ఇచ్చిన ఈ ఇంటర్వ్యూలో, 'ధురంధర్: ది రివెంజ్' సినిమాలో తన 'బడే సాహెబ్' పాత్ర కోసం చేసిన ట్రాన్స్‌ఫర్మేషన్ గురించి, అలాగే హీరో రణ్‌వీర్ సింగ్‌తో తన అనుభవాలను పంచుకున్నారు. డానిష్ ఇక్బాల్ చెప్పిన ప్రకారం, 'బడే సాహెబ్' గెటప్‌లో మొదటిసారి సెట్‌లోకి వెళ్లినప్పుడు అక్కడ ఉన్నవారంతా షాక్‌కు గురయ్యారని తెలిపారు. ముఖ్యంగా రణ్‌వీర్ సింగ్ తన లుక్ చూసి ఆశ్చర్యపోయారని చెప్పారు. "మేకప్ తర్వాత నన్ను చూసిన రణ్‌వీర్ 'యే క్యా హో గయా?' అంటూ ఆశ్చర్యంతో స్పందించారు. సెట్లో ఉన్న ప్రతి ఒక్కరూ అదే రియాక్షన్ ఇచ్చారు"



అని డానిష్ వెల్లడించారు.
రణ్‌వీర్ సింగ్ వ్యక్తిత్వం గురించి మాట్లాడుతూ, ఆయనను ఎంతో స్నేహపూర్వకంగా, ఆప్యాయంగా ఉండే వ్యక్తిగా అభివర్ణించారు. "అతను చాలా ఎనర్జిటిక్ అని అందరూ చెబుతారు.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567